

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 సంచిక : 231 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 13 డిసెంబర్ 2024 | వెల : 4/-




## నాలుగు రోజుల పాటు ధరణి సేవలు బంద్

**డేటాబేస్ వర్షన్ అప్‌గ్రేడ్ చేయనున్న నేపథ్యంలో ధరణి సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటన**

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజుల పాటు ధరణి పోర్టల్ సేవలు బంద్ కానున్నాయి. డేటాబేస్ వర్షన్ అప్‌గ్రేడ్ చేయనున్న నేపథ్యంలో ధరణి సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి అప్‌గ్రేడేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయానికి ఈ అప్‌గ్రేడేషన్ ప్రక్రియ ముగియనుంది. కాబట్టి ఈ మధ్యకాలంలో ధరణి సేవలు అందుబాటులో ఉండవని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నిజానికి గత మూడు రోజుల నుంచే ధరణి సేవల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం నుంచి ధరణి ఓటీపీలు కూడా రావడం లేదని మీ సేవా నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. అంతకంటే ముందు రెండు రోజులు ధరణి పోర్టల్ ద్వారా కేవలం సేల్ డీడ్ మాత్రమే అయ్యాయని చెబుతున్నారు. టీఎం 33, గిఫ్ట్ డీడ్స్ వంటి మాడ్యుల్స్ పనిచేయలేదని అంటున్నారు.

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

- ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి..
- కేంద్ర మంత్రులతో కీలక భేటీ..
- ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి
- కిషన్ రెడ్డిని కలిసినప్పుడు సీఎం వెంట కాంగ్రెస్ ఎంపీలు
- వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్న ముఖ్యమంత్రి



హైదరాబాద్

కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం తెలంగాణకు రావాల్సిన నిధులు, ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం కిషన్ రెడ్డిని కలిశారు. కిషన్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పారు. రేవంత్ రెడ్డికి కూడా కిషన్ రెడ్డి శాలువా కప్పారు. అనంతరం ఇరువురు కాసేపు వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు. ఈ భేటీలో కాంగ్రెస్ ఎంపీలు కూడా పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఆ తర్వాత కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ కానున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పెద్దలను సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఏడాది పాలనలో సాధించిన రాష్ట్ర ప్రగతిపై ఆయన కాంగ్రెస్ అధిష్ఠానానికి సమగ్ర నివేదిక ఇవ్వనున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో మంగళవారం సీఎం చర్చలు జరిపారు. ఈ మేరకు ఏడాది పాలనకు సంబంధించి సమగ్ర నివేదికను రూపొందించినట్లు తెలుస్తోంది. బుధవారం బంధువుల వివాహ వేడుకలో పాల్గొనేందుకు ఆయన రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎంకు విమానాశ్రయంలో ఆ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు గోవింద్‌సింగ్, సీఎల్పీ నేత తికారం జల్లి, ఎమ్మెల్యే అమిత్ చరణ్‌లు ఘనస్వాగతం పలికారు. వివాహ వేడుకల అనంతరం నేడు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ చేరుకున్నారు. ఇవాళ పలువురు కేంద్ర మంత్రులను కలిసి అనంతరం శుక్రవారం నాడు ఢిల్లీ పెద్దలను కలవనున్నారు. ప్రగతి నివేదికలో భాగంగా గ్యారెంటీల అమలుతోపాటు రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ తదితర పథకాల అమలు, కులగణన వంటి అంశాలను అధిష్ఠానానికి వివరించనున్నారు. ఈ క్రమంలోనే మంత్రివర్గ విస్తరణపైనా అధిష్ఠానం పెద్దలతో చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మరోవైపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. సీఎంతో కలిసి పలువురు కేంద్ర - మిగతా3లో

# లగచర్ల రైతుకు బేడీపై సీఎం సీరియస్


- రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై సీఎం ఆగ్రహం
- రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సిన అవసరం ఏంటని అధికారులపై సీఎం ఫైర్
- ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ





హైదరాబాద్

లగచర్ల రైతుకు బేడీల ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి అధికారులను ఆరా తీశారు. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సిన అవసరం ఏంటని అధికారులపై సీఎం ఫైర్ అయ్యారు. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి చర్యలను సహించేదిలేదని - మిగతా3లో



## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- ఈ సమావేశాల్లోనే సభ ముందుకు బిల్లు
- బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందడమే తరువాయి
- విస్తృత సంప్రదింపుల కోసం జేపీసీ సిఫార్సు చేసే అవకాశం
- ఈ బిల్లుపై చర్చించేందుకు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్‌లనూ ఆహ్వానించనున్నట్టు సమాచారం.
- 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్ విషయంలో కీలక నిర్ణయం


# ఉద్యోగుల సమయపాలనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



- అమలులోకి వచ్చిన ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్
- మధ్యాహ్నం 12 గంటలు దాటినా కొందరు ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంపై మంత్రులు ఆగ్రహం
- ఫేస్ రికగ్నిషన్‌కు సంబంధించి సీఎస్ శాంతి కుమారి ఇప్పటికే ఆదేశాలు జారీ
- ఇకపై ఫేషియల్ రికగ్నేషన్ విధానంపైనే రోజువారి అటెండెన్స్ నమోదు

హైదరాబాద్

తెలంగాణ సచివాలయంలో గురువారం నుంచి ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్ అమలులోకి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటలు దాటినా కొందరు ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉద్యోగుల సమయపాలనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఫేస్ రికగ్నిషన్‌కు సంబంధించి సీఎస్ శాంతి కుమారి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఇకపై - మిగతా3లో




## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు
- ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో మరోసారి కాల్పుల మోత
- 12 మంది మావోయిస్టులు మృతి
- ఘటనా స్థలంలో భారీగా ఆయుధాల స్వాధీనం

# మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌దే నిర్ణయం

- భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు
- ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని
- వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదు
- రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించాం



ఢిల్లీ

మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క ఇవాళ(గురువారం) ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. - మిగతా3లో



## దేశంలో రోజు రోజుకూ యాక్సిడెంట్ల సంఖ్య పెరుగుతుంది

- కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ
- రోడ్డు ప్రమాదాలపై అంతర్జాతీయ సమావేశాల్లో చర్చలు జరిగే సమయంలో తన ముఖాన్ని దాచుకోవాల్సి వస్తోంది
- భారత్‌లో మనుషుల ప్రవర్తన మారాల్సిన అవసరం ఉంది
- సమాజం చాలా మారాలి.. రోడ్డు రూల్‌ను అందరూ గౌరవించాలి
- రోడ్లపై ట్రక్కుల పార్కింగ్ వల్ల ప్రమాదాలు జరుగుతుంది

# జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

జమిలి ఎన్నికలకు సంబంధించి కీలక ముందడుగు పడింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా రూపొందించిన 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందడమే తరువాయిగా ఉంది.

ఇక ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టిన తర్వాత విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) సిఫార్సు చేసే అవకాశం ఉన్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ బిల్లుపై చర్చించేందుకు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్‌లనూ ఆహ్వానించనున్నట్టు సమాచారం. కాగా, జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై కేంద్ర ప్రభుత్వం నియమించిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇప్పటికే నివేదిక సమర్పించిన సంగతి తెలిసిందే.

2019లో 73వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనే ఆలోచనను ప్రధాని మోదీ తొలిసారిగా ప్రతిపాదించారు. 2024లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దీనిపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఒకే దేశం ఒకే ఎన్నికలు ఏంటి?

2019 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఒక దేశం ఒకే ఎన్నికలు అనే అంశాన్ని ప్రస్తావించారు. అప్పటి నుంచి చాలా సందర్భాల్లో 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అంటూ బీజేపీ మాట్లాడుతోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలకు




చెందిన లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనేది ఈ బిల్లు లక్ష్యం. ప్రస్తుతం ఐదేళ్ల వ్యవధిలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. భారత రాజ్యాంగంలో దీనిని ఏర్పాటు చేశారు. దీంతోపాటు వివిధ రాష్ట్రాల శాసనసభల పదవీకాలం వేర్వేరు సమయాల్లో ముగుస్తుంది. దానికగుణంగా ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.

పలు రాష్ట్రాల్లో మాత్రం..

కొన్ని రాష్ట్రాల్లో ఒకేసారి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిలో అరుణాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం వంటి రాష్ట్రాలు ఉన్నాయి. అదే సమయంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మిజోరాం వంటి రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎన్నికలు జరగగా, లోక్‌సభ ఎన్నికలు ముగిసిన ఆరు నెలల్లోనే హర్యానా, జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత మహారాష్ట్ర, జార?ండ్‌లో కూడా ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు ఢిల్లీలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఇలా ప్రతిసారీ ఎన్నికలు నిర్వహించకుండా దేశం మొత్తం ఒకే సారి ఎన్నికలు నిర్వహించడమే ఈ బిల్లు ఉద్దేశం.

**ఏకకాల ఎన్నికలపై ఏర్పాటైన కమిటీ సిఫార్సులు ఏంటి?**

ఏకకాల ఎన్నికల సిఫార్సులను రెండు దశల్లో అమలు చేస్తామని కమిటీ తన నివేదికలో పేర్కొంది. తొలి దశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. రెండవ దశలో స్థానిక సంస్థల ఎన్నికలు (పంచాయత్ మరియు మున్సిపాలిటీ) సాధారణ ఎన్నికలు జరిగిన 100 రోజులలోపు నిర్వహించబడతాయి. దీని కింద అన్ని ఎన్నికలకు ఒకే ఓటరు జాబితాను సిద్ధం చేస్తారు. ఇందుకోసం దేశ వ్యాప్తంగా విస్తృత చర్చకు శ్రీకారం చుట్టనున్నారు. ఇంప్లిమెంటేషన్ గ్రూప్ కూడా ఏర్పడుతుంది.

**కోవింద్ కమిటీ ఏం చెప్పిందంటే**

1951 నుంచి 1967 మధ్య ఏకకాలంలో ఎన్నికలు జరిగాయి

1999లో లా కమిషన్ 170వ నివేదిక ఐదేళ్లలోపు లోక్‌సభ, అన్ని శాసనసభలకు ఎన్నికలను సూచించింది

2015లో పార్లమెంటరీ కమిటీ 79వ నివేదిక రెండు దశల్లో ఒకేసారి ఎన్నికలు నిర్వహించే మార్గాలను సూచించింది.

రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన జరిగిన అత్యున్నత స్థాయి కమిటీ రాజకీయ పార్టీలు, నిపుణులతో సహా వివిధ వాటాదారులతో విస్తృత సంప్రదింపులు జరిపింది.

దేశంలో ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు విస్తృత మద్దతు లభిస్తున్నట్లు విస్తృతమైన అభిప్రాయాలు ఉన్నాయని వెల్లడించింది

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



**ఛత్తీస్‌గడ్ :** ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో మరోసారి కాల్పుల మోత మోగింది. దంతెవాడ జిల్లాలో గురువారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను భద్రతా బలగాలను స్వాధీనం చేసుకున్నారు. దంతెవాడ, నారాయణపూర్ జిల్లాల సరిహద్దు అటవీప్రాంతంలో ఈరోజు ఆపరేషన్ జరిగింది. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు జరిగాయి. బస్తర్ పరిధిలో 4 జిల్లాల భద్రతా బలగాలు కూంబింగ్‌కు వెళ్లగా.. వారికి మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఈరోజు తెల్లవారుజాము 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. కూంబింగ్‌లో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

కాగా.. దేశం నుంచి మావోయిస్టులను ఏరివేయాలని కేంద్రహెూంమంత్రి అమిత్‌షా చాలా పట్టుదలతో ఉన్నారు. 2026, మార్చి 31 నాటికి ఆపరేషన్ ఖగార్‌లో భాగంగా ఈ దేశంలో మావోయిస్టు పార్టీ ఉండకూడదన్న అమిత్ షా డెడ్‌లైన్‌తో భద్రతాబలగాలు పెద్దఎత్తున వరుస ఎన్‌కౌంటర్‌లు చేస్తున్నారు. వరుస ఎన్‌కౌంటర్‌లో ఛత్తీస్‌గడ్ దండకారణ్యం యుద్ధ భూమిగా మారింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా గతంలో 18 రాష్ట్రాల్లో ప్రభావం ఉన్న మావోయిస్టులు ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంకే పరిమితమయ్యారు. మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న అబూజ్‌మాట్ అటవీ ప్రాంతం టార్గెట్‌గా భద్రతా బలగాలు అడుగులు వేస్తున్నాయి. సుమారు లక్షల మంది పారామిలటరీ బలగాలు వరుస ఎన్‌కౌంటర్‌లకు దిగుతున్నారు. దీంతో తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో హైఅలర్ట్ వాతావరణం నెలకొంది. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్ర అణచివేత ధోరణి ఉండటంతో మావోయిస్టులు తెలంగాణలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయన్న నిఘా వర్గాల సమాచారంతో తెలంగాణ సరిహద్దుల్లో ఆ రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. అయితే వరుస ఎన్‌కౌంటర్‌లు మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బగా చెప్పుకొచ్చారు. కరోనా సమయంలో అగ్రనేతలు నేలరాలగా, తాజాగా జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లలో అనేక మంది మావోయిస్టు ముఖ్యనాయకులు ప్రాణాలు కోల్పోయారు.

బీజాపూర్, సుకుమార్,నారాయణపూర్, దంతెవాడ జిల్లాల పరిధిలో పెద్దఎత్తున భద్రతా బలగాలు మోహరించి మావోయిస్టులను ఏరవేసే పనిలో పడ్డాయి. భద్రతాబలగాలకు మావోయిస్టులకు జరుగుతున్న పోరుతో యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న పరిణామాలతో తెలంగాణ పోలీసులు అప్రమత్తతతో ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీతో పాటు మొత్తం గోదావరి పరివాహక ప్రాంతాల్లో హైఅలర్ట్ వాతావరణం కనిపిస్తోంది. ఇటీవల తెలంగాణలో రెండు భారీ ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకున్నాయి. సెప్టెంబర్ 5న కరకగూడెం ఎన్‌కౌంటర్, డిసెంబర్ 1న చలపాక ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. తెలంగాణలో మావోయిస్టులు ప్రవేశించకుండా కట్టుదిట్టమైన వాతావరణం కనిపిస్తోంది.

# ఢిల్లీకి చేరిన మహారాష్ట్ర పంచాయితీ..
# క్యాబినెట్ విస్తరణపై కీలక చర్చలు..

**ముంబై:** మహారాష్ట్ర మంత్రివర్గ కేటాయింపు అంశం ఇప్పుడు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యమంత్రి పదవి ఆశించి ఉపముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకున్న శివసేన అధినేత ఏక్‌నాథ్ షిండే.. బీజేపీ అధిష్ఠానంపై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇవాళ(గురువారం) ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఎన్డీయే పెద్దలతో జరిగిన కీలక సమావేశంలో ఏక్‌నాథ్ షిండే పాల్గొనలేదనే ప్రచారం జోరందుకుంది. కాగా, ప్రస్తుతం ఏక్‌నాథ్ షిండే కొన్ని కీలక మంత్రిత్వ శాఖలను ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు బీజేపీ విముఖత చూపడంతోనే ఆయన ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. అయితే మహాయుతిలో క్యాబినెట్ విస్తరణపై వివాదం నడుస్తోందన్న ప్రచారాన్ని మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ కొట్టిపారేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఇవాళ ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షా అధ్యక్షతన కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ హాజరయ్యారు. అయితే క్యాబినెట్ విస్తరణ కోసమే అజిత్ పవార్ ఢిల్లీకి వచ్చారంటూ జరుగుతున్న ప్రచారాన్ని సీఎం ఫడ్నవీస్ ఖండించారు. ఆయన కొన్ని పనుల కారణంగా ఢిల్లీకి వచ్చారని, ఈ మేరకు సమావేశంలో పాల్గొన్నారని చెప్పారు. ప్రచారం జరుగుతున్నట్లుగా మహాయుతిలో ఎలాంటి వివాదాలు లేవంటూ ఆయన చెప్పుకొచ్చారు. షిండే సమావేశానికి హాజరుకాకపోవడానికి క్యాబినెట్ కేటాయింపు ఏమాత్రం కారణం కాదని ఫడ్నవీస్ తేల్చి చెప్పారు. అలా జరుగుతున్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. అలాగే ఈ సమావేశంలో క్యాబినెట్ విస్తరణపై ఎలాంటి చర్చలూ జరగలేదని ఫడ్నవీస్ చెప్పారు. క్యాబినెట్ విస్తరణపై బీజేపీ పార్లమెంటరీ బోర్డు,



పార్టీ సీనియర్ నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటుందని సీఎం ఫడ్నవీస్ తెలిపారు. బీజేపీ కోటా నుంచి మహారాష్ట్ర మంత్రులను ఎంపిక చేసే విషయంలో నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన చెప్పారు. అదే విధంగా ఎన్సీపీ, శివసేన తమతమ అభ్యర్థుల పేర్లను నిర్ణయిస్తాయని ఫడ్నవీస్ చెప్పుకొచ్చారు. మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన ఫార్ములాపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. అయితే ఢిల్లీలో అమిత్ షా, జేపీ నడ్డాతో జరిగిన సమావేశానికి ఏక్‌నాథ్ షిండే హాజరుకాకపోవడం, సీఎం ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ వెంట ఆయన దేశ రాజధానికి రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మహాయుతి మిత్రపక్షాలతో మహారాష్ట్ర మంత్రిత్వ శాఖల పంపిణీకి సంబంధించి బీజేపీ అధిష్ఠానంతో చర్చలు జరిపేందుకే ఫడ్నవీస్ డిసెంబర్ 11న ఢిల్లీ చేరుకున్నారని ప్రచారం జరిగింది. అయితే శివసేన అధినేత ఏక్‌నాథ్ షిండే ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. షిండే కీలక మంత్రి పదవులు ఆశిస్తున్నారని, అందుకు బీజేపీ ఒప్పుకోలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. శివసేనకు పట్టణాభివృద్ధి వంటి ఒక్క ప్రధాన మంత్రిత్వ శాఖనే కేటాయించడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నట్లు షిండే సన్నిహితులు చెబుతున్నారు. షిండే హెూంశాఖ కావాలని పట్టుపడుతున్నారు. కానీ అది ఇచ్చేందుకు సిద్ధంగా లేమని బీజేపీ బహిరంగంగానే చెప్పేసింది. అలాగే రెవెన్యూ, పబ్లిక్ వర్క్స్, హౌసింగ్, పరిశ్రమ వంటి పెద్దపెద్ద మంత్రిత్వ శాఖలను షిండే ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

## దేశంలో రోజు రోజుకూ యాక్సిడెంట్ల సంఖ్య పెరుగుతుంది



**న్యూఢిల్లీ:** దేశంలో రోజు రోజుకూ యాక్సిడెంట్ల సంఖ్య పెరుగుతున్నట్లు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ప్రమాదాల నివారణపై లోక్‌సభలో సమాధానం ఇస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. విదేశాల్లో జరిగే సమావేశాలకు వెళ్లిన సమయంలో.. రోడ్డు ప్రమాదాలపై చర్చ జరుగుతున్నప్పుడు.. తన ముఖాన్ని దాచుకునేందుకు ప్రయత్నిస్తానని మంత్రి పేర్కొన్నారు. తొలి సారి కేంద్ర రోడ్డు రవాణా, హైవే శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో .. ప్రమాదాలను 50 శాతం వరకు తగ్గించేందుకు టార్గెట్ పెట్టుకున్నానని, కానీ ప్రమాదాలను తగ్గించడం కాదు కదా, వాటి సంఖ్య పెరుగుతోందని చెప్పడానికి సిగ్గుపడడం లేదని మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై అంతర్జాతీయ సమావేశాల్లో చర్చలు జరిగే సమయంలో తన ముఖాన్ని దాచుకోవాల్సి వస్తోందని మంత్రి చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఓ సప్లిమెంటరీ ప్రశ్నకు బదులిస్తూ.. భారత్‌లో మనుషుల ప్రవర్తన మారాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజం చాలా మారాలని, రోడ్డు రూల్‌ను అందరూ గౌరవించాలన్నారు. కొన్నేళ్ల క్రితం ఫ్యామిలీతో ప్రయాణిస్తున్న సమయంలో తన వాహనానికి యాక్సిడెంట్ జరిగిందని, అప్పుడు చాలా రోజులు ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నట్లు గుర్తు చేశారు. ప్రమాదాలపై వ్యక్తిగత అనుభవం ఉన్నట్లు మంత్రి వెల్లడించారు.

రోడ్లపై ట్రక్కుల పార్కింగ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు మంత్రి చెప్పారు. చాలా వరకు ట్రక్కులు లేన్ డిసిప్లేన్ పాటించడం లేదన్నారు. బస్సు బాడీని తయారు చేసే విషయంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాలన్నారు. బస్సు విండో దగ్గర సుత్తె ఉండాలని, ఎందుకంటే ప్రమాదం జరిగిన సమయంలో దాని ద్వారా తప్పించుకోవచ్చు అన్నారు.

దేశంలో ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదాల వల్ల సుమారు 1.78 లక్షల మంది మరణిస్తున్నట్లు చెప్పారు. దీంట్లో 60 శాతం మంది బాధితులు 18 నుంచి 34 ఏళ్ల మధ్య వయసు వారున్నారు. ప్రమాదాల జాబితాలో ఉత్తరప్రదేశ్ లీడింగ్‌లో ఉన్నది. నగరాల్లో ఢిల్లీ అగ్రస్థానంలో ఉన్నది. యూపీలో రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి ఏడాది 23 వేల మంది మరణిస్తున్నారు. అంటే సుమారు 13.7 శాతం అన్నమాట. ఆ తర్వాత జాబితాలో తమిళనాడు ఉన్నది. తమిళనాడులో ప్రతి ఏడాది 18 వేల మంది మరణిస్తున్నారు. ఇది మొత్తంలో 10.6 శాతం.

మహారాష్ట్రలో ప్రతి ఏడాది 15 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆ తర్వాత మధ్యప్రదేశ్(13వేలు) ఉన్నది. ఢిల్లీ సిటీలో ప్రతి ఏడాది 1400 మంది మరణిస్తున్నారు. బెంగుళూరు రెండో స్థానంలో ఉన్నది ఆ సిటీలో 915 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. జైపూర్‌లో ఏడాదికి 850 మంది మరణిస్తున్నారు. అత్యంత సులువుగా డ్రైవింగ్ లైసెన్సు దొరికే దేశం మనదే అని చెప్పడానికి సంకోచించడం లేదన్నారు. కానీ జనాల్లో డ్రైవింగ్ సెన్స్ లేదన్నారు.

## మళ్లీ అధికారంలోకి వస్తే..
## ప్రతి మహిళకు రూ.2,100 : కేజ్రీవాల్



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడు పెంచింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు అనేక హామీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే ఆటో డ్రైవర్లకు ఐదు కీలక హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మహిళలకు ఆమ్ ఆద్మీ పార్టీ గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఎన్నికల్లో ఆప్‌ను గెలిపిస్తే 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకూ నెలకు రూ.2,100 అందజేస్తామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. గురువారం సీఎం అతిశీతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'ప్రతి మహిళకు రూ.1,000 ఇస్తామని గతంలో హామీ ఇచ్చాము. అయితే, కొంతమంది మహిళలు నా వద్దకు వచ్చి ద్రవ్యోల్బణం కారణంగా రూ.1,000 సరిపోవడం లేదని చెప్పారు. అందుకే వారి అభ్యర్థన మేరకు 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ నెలకు రూ.2,100 ఇస్తాం' అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలోకే ఈ మొత్తాన్ని జమ చేయనున్నట్లు వెల్లడించారు.

## సోరస్, అదానీ అంశాలపై లోక్‌సభలో గందరగోళం

న్యూఢిల్లీ: లోక్‌సభలో ఇవాళ కూడా గందరగోళం నెలకొన్నది. సభ ప్రారంభమైన క్షణం నుంచి అధికార, విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. దీంతో సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత మరోసారి 2 గంటల వరకు వాయిదా వేశారు. అమెరికా వ్యాపారవేత్త జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ పార్టీకి లింకు ఉన్నట్లు బీజేపీ ఆరోపించగా, అదానీ అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇరు వైపుల సభ్యుల నినాదాలతో సభ హెూరెత్తింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తర్వాత.. జీరో అవర్‌లో ప్రతిష్టంభన మొదలైంది. ఎంపీ జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, బీజేపీకి లింకులు ఉన్నట్లు ఆరోపించారు. అయితే ఆ వ్యాపారవేత్త పేరును రికార్డుల్లో చేర్చడం లేదని ప్రభుత్వం తెలిపింది. దీంతో విపక్ష సభ్యులు ఆందోళన ఉధృతం చేశారు. కాంగ్రెస్ నేతలకు, జార్జ్ సోరస్‌కు లింకులు ఉన్నట్లు బీజేపీ నేత నిశీకాంత్ దూబే ఆరోపించారు. ఇండియాను నిర్వీర్యం చేసేందుకు సోరస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తోందని విమర్శించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత ఒంటి గంట, ఆ తర్వాత రెండు గంటల వరకు సభను వాయిదావేశారు.

## ట్రంప్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి
## చైనా అధ్యక్షుడికి ఆహ్వానం



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 20న అగ్రరాజ్యానికి 47వ అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాధినేతలు హాజరుకానున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఆహ్వానాలు కూడా పంపుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు కూడా ఆహ్వానం పంపినట్లు తెలిసింది. ట్రంప్ అధ్యక్ష బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి రావాల్సిందిగా జిన్‌పింగ్‌ను ఆహ్వానించినట్లు సమాచారం. నవంబర్‌లోనే ఆహ్వానం పంపినట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. అయితే, ఈ వార్తలపై వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం ఇప్పటి వరకూ స్పందించలేదు. ఇదిలా ఉండగా.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని ట్రంప్ ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్‌ను చంపేస్తారా.. జాతీయ నాయకులపై జగ్గారెడ్డి ఫైర్

కాంగ్రెస్ జాతీయ నాయకులపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ నాయకుల తీరుపై ఆయన మండిపడ్డారు. ఏఐసీసీ కార్యదర్శి విష్ణుతో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ వ్యవహారం సరిగ్గా లేదని జగ్గారెడ్డి తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను చంపేస్తారా అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసలు ఏఐసీసీ కార్యదర్శి విష్ణు, ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ రాష్ట్రంలో ఉన్నారా.. వేరే రాష్ట్రానికి వెళ్లిపోయారా అని ప్రశ్నించారు. అధికార పార్టీ అంటే ఎలా ఉండాలి.. ఇలాగేనా అధికార పార్టీ ఉండే తీరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఏం చేస్తున్నారో మీకైనా అర్ధమవుతోందా అని మండిపడ్డారు. తెలంగాణలో నామినేటెడ్ పోస్టులతో పాటు పార్టీ పదవుల కేటాయింపుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కీలక నేతలైన తమకు తెలియకుండా నియామకాలు జరుగుతుండటంపై జగ్గారెడ్డి ఫైర్ అయినట్లు తెలుస్తోంది.



**పదవుల పంపకంపై..**

పార్టీలో పదవులు, ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టులకు సంబంధించి స్థానిక నేతలకు సరైన సమాచారం ఉండకపోవడంపై జగ్గారెడ్డి ఏఐసీసీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమతో ఎలాంటి చర్చలు జరపకుండానే పేర్లు ప్రకటిస్తున్నారని జగ్గారెడ్డి తెలిపారు. తమకు తెలియకుండా కొత్తవారిని పదవుల కోసం సిఫార్సు చేస్తున్నారని, అధిష్టానం ఫైనల్ చేసిన తర్వాత తమకు తెలుస్తోందన్నారు. ఇలాచేస్తే కాంగ్రెస్ పార్టీ మనుగడ తెలంగాణ కష్టమవుతుందన్నారు. తెలంగాణలో పార్టీని చంపేయాలనే లక్ష్యంతో కొందరు నేతలు పనిచేస్తున్నట్లు ఆరోపించారు. ఏఐసీసీ నేతలపై జగ్గారెడ్డి వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. జగ్గారెడ్డికి ఆగ్రహం తెప్పించేలా ఎలాంటి నియామకాలు చేపట్టారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. గతంలోనూ పార్టీలో కొందరు నాయకుల తీరుపై జగ్గారెడ్డి బహిరంగంగా విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని బహిరంగంగానే జగ్గారెడ్డి చెబుతుంటారు. దీనిలో భాగంగా ఏఐసీసీ నేతలపై జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సంచలనంగా మారాయి.

**ముక్కుసూటిగా**

ఏ విషయాన్నైనా జగ్గారెడ్డి ముక్కుసూటిగా చెబుతారనే పేరుంది. సొంత పార్టీ నేతలపై అప్పుడప్పుడు జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తుంటారు. అవతలివారి స్థాయిని పక్కనపెట్టి మరీ విమర్శలు చేస్తుంటారు. పార్టీపై విపక్షాలు విమర్శలు గుప్పించినా ధీటుగా సమాధానం ఇస్తుంటారు. ప్రస్తుతం సొంత పార్టీ నేతలపైనే ఆయన విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల నియామకంలో ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్నవారికి దక్కడం లేదదంటూ జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏఐసీసీ కార్యదర్శి విష్ణు, ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ తమ పనితీరు మార్చుకోవాలని జగ్గారెడ్డి హితవు పలికారు.

# లగచర్ల రైతుకు బేడీపై సీఎం రేవంత్ సీరియస్

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై గ్రామస్తులు దాడికి పాల్పడం సంచలనంగా మారింది. ఈ ఘటనలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ప్రధాన నిందితుడు సురేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అలాగే కలెక్టర్‌పై దాడికి పాల్పడిన కొందరు లగచర్ల రైతులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో రైతు హీర్యానాయక్ ఒకరు. ఈ రైతు ప్రస్తుతం కంది సెంట్రల్ జైలులో ఉన్నాడు. అయితే గత రాత్రి(బుధవారం) హీర్యాకు ఛాతిలో నొప్పి రావడంతో అతడిని జైలు అధికారులు సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈరోజు కూడా మరోసారి వైద్య పరీక్షల నిమిత్తం హీర్యానాయక్‌ను సంగారెడ్డి జనరల్ ఆస్పత్రికి జైలు అధికారులు తీసుకొచ్చారు. అయితే ఆస్పత్రికి





తీసుకువస్తున్న సమయంలో హీర్యా నాయక్ చేతికి బేడీలు ఉన్నాయి. బేడీలతోనే హీర్యానాయక్‌ను పోలీసులు సంగారెడ్డి ఆస్పత్రికి తీసుకొచ్చారు. అంతేకాకుండా బేడీలతో రైతుకు చికిత్స అందజేశారు. ఇప్పుడు ఇది రచ్చకు దారి తీసింది. రైతును బేడీలతో ఎలా తీసుకువస్తారంటూ పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ బేడీల అంశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి చేరడంతో సీఎం సీరియస్ అయ్యారు. వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**హీర్యా నాయక్ ఆరోగ్య పరిస్థితిపై**

హీర్యా నాయక్ ఆరోగ్య పరిస్థితిపై సంగారెడ్డి జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ అనిల్ మీడియాతో మాట్లాడుతూ.. హిర్యనాయక్‌కి రాత్రి ఛాతిలో నొప్పి రావడంతో కంది జైల్ ఆస్పత్రికి తీసుకువచ్చారు రాత్రే ఈసీజీ తీశాం నార్మల్‌గా ఉందని అన్నారు. ఈరోజు ఉదయం మళ్లీ కొన్ని చెక్ అప్‌ల కోసం ఆస్పత్రికి రమ్మని చెప్పమన్నారు. ఉదయం కూడా 2డీ ఈకో, ఈసీజీతో పాటు మిగతా కొన్ని పరీక్షలు చేశామని.. అన్ని నార్మల్‌గానే ఉన్నాయన్నారు. కార్డియాక్‌వలుషేన్ కోసం గాంధీకి రెఫర్ చేశామని.. ప్రస్తుతం వీర్యనాయక్ స్టేబుల్ గానే ఉన్నారని చెప్పారు.. అయిన కూడా సేఫ్ సైడ్ కోసం, కార్డియాలజిస్ట్ ఒపీనియన్ కోసం గాంధీకి రిఫర్ చేశామని అన్నారు. ఇప్పటి వరకు తాము చేసిన ఈసీజీ,2డీ ఈకో టెస్టులో అన్ని నార్మల్ గానే ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ అనిల్ తెలిపారు.

# బీజేపీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. తక్షణమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్:** బయ్యారం ఉక్కు-తెలంగాణ హక్కు అంటూ తెలంగాణ ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తున్నాం ఎమ్మెల్సీ కవిత అన్నారు. 2013లోనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కేసీఆర్ లేఖ రాశారని గుర్తుచేశారు. బయ్యారంలో లక్షా 41 వేలకు పైగా ఎకరాల్లో 300 మిలియన్ టన్నులకుపైగా ఐరన్ ఓర్ నిల్వలు ఉన్నాయని చెనప్పారు. అక్కడ ఉక్కు పరిశ్రమ వస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు పెరుగుతాయి అన్నది కేసీఆర్ ఆలోచన అని తెలిపారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో ఉందని, కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా చట్టాన్ని మాత్రం అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్రంలో పదేండ్లకు పైగా అధికారంలో ఉన్న బీజేపీ హామీని అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారని వెల్లడించారు. ఐరన్ ఓర్ నాణ్యత నేపథ్యంలో ఉక్కు పరిశ్రమ సాధ్యం కాదని బీజేపీ ప్రభుత్వం సాకు చూపిస్తున్నదని విమర్శించారు. ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కావడానికి అవసరమైన మరో 100 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్‌ను ఛత్తీస్‌గఢ్ నుంచి తీసుకువచ్చేందుకు కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వంతో కేసీఆర్ మాట్లాడారని చెప్పారు. బీజేపీకి తెలంగాణ పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి, ప్రేమ ఉన్నా



తక్షణమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కాదని పార్లమెంటు సాక్షిగా తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడం బాధాకరమన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్కరు కూడా స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఉక్కు పరిశ్రమ కోసం డిమాండ్ చేశారని, ఇప్పుడు మాత్రం మాట్లాడటం లేదని చెప్పారు. బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయించాలన్నారు.

**కష్టాల కడలిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు: ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్:** విద్యాలయాల్లో వసతులు కల్పించడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కష్టాల కడలిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలు కొట్టుమిట్టాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు దుప్పట్లు లేక చలికి వణికిపోతూ నేలపైనే నిద్రిస్తున్నారని, చన్నీటితో స్నానం చేస్తున్నారన్నారు. ఇది ప్రభుత్వ చేతగానితనానికి, అసమర్థతకు నిదర్శనమని మండిపడ్డారు. కేవలం జగిత్యాల జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఇదే రకమైన పరిస్థితులు ఉన్నాయని చెప్పడంలో సందేహం లేదన్నారు. ఆడబిడ్డలు చదువుతున్న పాఠశాల్లో అన్ని వసతులు కల్పించాలని, తగిన విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం సారంగాపూర్ కస్తూర్బా విద్యాలయంలో తొమ్మిది మంది విద్యార్థినులు అస్వస్థత చెందగా, అందులో ముగ్గురిని స్థానిక దవాఖానకు, మరో ఆరుగురిని జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స అనంతరం కోలుకోవడంతో సాయంత్రం ఇండ్లకు పంపించిన విషయం తెలిసిందే. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగింది. దీంతో 15 మంది విద్యార్థినులు దవాఖానలో చేరారు.

# సౌందర్య బంగ్లా చుట్టూనే మంచు వారి లొల్లి

**హైదరాబాద్ :** మంచు మనోజు కుటుంబలో ఆస్తుల చిచ్చి రచ్చకెక్కింది. గతంలో ఇంట్లోనే ఉన్న ఈ వివాదాలు ఇప్పుడు వీధికెక్కాయి. ముఖ్యంగా మంచు మనోజ్, మోహన్ బాబు లమధ్య ఈ వివాదం తారాస్థాయికి చేరుకుంది.టాలీవుడ్ ఇండస్ట్రీలో మోహన్ బాబకు ప్రత్యేక గుర్తింపు ఉంది. నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో సినిమాల్లో నటించిన ఆయన రియల్ లైఫ్ లోనూ రాజకీయాల్లో ప్రవేశించారు. పలు సందర్భాల్లో మోహన్ బాబు తన ఫ్యామిలీ గురించి గొప్పగా చెప్పుకునేవారు. తమ కుటుంబం క్రమశిక్షణకు మారుపేరు అనుకునేవారు. కానీ ఇప్పుడు ఆయన కుమారుడు మంచు మనోజ్ తో గొడవలు రావడంతో ఆయన దీనిని తీవ్ర అవమానంగా ఫీలవుతున్నారు. తాజాగా మోహన్ బాబు నివాసం ఉంటున్న వద్దకు మంచు మనోజ్ బౌన్సర్లతో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో మోహన్ బాబు నియంత్రణ కోల్పోయి మీడియాపై దాడి చేయడం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో అసలు గొడవ ఎందుకు జరుగుతోంది? దేని కోసం మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య వాగ్వాదం ఏర్పడుతుంది? అనే వివరాల్లోకి వెళితే..మంచు మనోజు కుటుంబలో ఆస్తుల చిచ్చి రచ్చకెక్కింది. గతంలో ఇంట్లోనే ఉన్న ఈ వివాదాలు ఇప్పుడు వీధికెక్కాయి. ముఖ్యంగా మంచు మనోజ్, మోహన్ బాబు లమధ్య ఈ వివాదం తారాస్థాయికి చేరుకుంది. ప్రస్తుతం మోహన్ బాబు శంషాబాద్ శివారులోని జల్ పల్లిలోని ఓ లగ్జరీ ఫాంహౌజ్ లో ఉంటున్నారు. అయితే ఈ వివాదం అంతా ఈ బంగ్లా చుట్టేనని అర్థమవుతోంది. మోహన్ బాబుకు చెందిన ఇది తనకే కావాలని మంచు మనోజ్ పట్టుబడుడుతున్నాడు. కానీ అలా కుదరదని మోహన్ బాబు అంటున్నాడు.అయితే ఈ బంగ్లా గురించి తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఎందుకంటే ఇది దివంగత నటి సౌందర్యకు చెందినది. ఆమెకు చెందిన దీనిని మోహన్ బాబు సొంతం చేసుకున్నారు. సౌందర్య చనిపోయిన తరువాత ఆమె కుటుంబ సభ్యులు దీనిని మోహన్ బాబుకు విక్రయించారని కొందరు చెబుతున్నారు. కానీ అక్రమంగా తీసుకున్నారని మరికొందరు వాదిస్తున్నారు. కానీ నిజమేంటో తెలియాల్సి ఉంది. అయితే ఈ ఫాం హస్ విలువ రూ.100 కోట్లు ఉంటుందని సమాచారం. అంతేకాకుండా ఇది లగ్జరీ లెవల్లో ఉండడంతో దీనిని సొంతం చేసుకోవాలని మంచ మనోజ్ పట్టుబడుతున్నాడు.కానీ మోహన్ బాబు మాత్రం తనకున్న ముగ్గురి సంతానానికి సమానంగా ఆస్తులు ప్రకటిస్తానని చెప్పారు. మోహన్ బాబుకు విష్ణుతో పాటు మనోజ్ కుమారులు ఉండుగా కూతురు లక్ష్మి ఉన్నారు. అయితే ఈ గొడవ ఎక్కువగా మంచు మనోజ్, మోహన్ బాబు మధ్యే ఎక్కువగా సాగుతోంది. ఈ విషయంలో ఎవరికి వారే తమదే న్యాయం అని అంటున్నారు. అయితే తాజాగా జరిగిన గొడవలో మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేయడం కలకలం రేపుతోంది. విషయంలో మంచు ఫ్యామిలీ మొత్తానికి నోటీసులు అందినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా మోహన్ బాబు తాజాగా మనోజ్ ను ఉద్దేశించి ఓ ఆడియోను రిలీజ్ చేశారు. కేవలం ఆస్తి కోసం తన పరువు తీస్తున్నావని మనోజ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వల్ల తల్లి ఆసుప్రతి పాలైందని, ఎవరో చెప్పిన మాటలు విని తండ్రిపై దాడి చేయడం తగదని అన్నారు. ఇక మీడియా ప్రతినిధులపై దాడి చేయడంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని కొందరు ఆందోళన చేస్తున్నారు

## ఉద్యోగుల సమయపాలనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

ఫేషియల్ రికగ్నేషన్ విధానంపైనే రోజువారి అటెండెన్స్ నమోదు చేయనున్నారు. గురువారం నుంచి అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఇది వర్తిస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగుల అటెండెన్స్ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో ప్రధానంగా రాష్ట్ర సచివాలయం పాలన విభాగానికి గుండెకాయ లాంటిది. అయితే కొంత మంది ఉద్యోగులు సమయానికి రావడంలేదని, ఇష్టానుసారంగా వస్తున్నారని, 12 గంటల వరకు కూడా కొంతమంది రావడం లేదని.. ఒక వేళ వచ్చినా.. సాయంత్రం 5 గంటలలోపే తిరిగి వెళ్లిపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్.. మంత్రులు కొందరు తమ శాఖల్లోని ఆకస్మిక తనిఖీలు చేశారు. ఉద్యోగులు సమయానికి రావడంలేదని తేలింది. అలా రాని ఉద్యోగుల నుంచి వివరణ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ అమలులోకి తీసుకువచ్చింది. ఉద్యోగుల సమయపాలన సెక్రటేరియట్ భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఫేస్ రికగ్నేషన్ అమలు నిర్ణయం తీసుకుంది.

## రైతు హీర్యా నాయక్ ఉగ్రవాదా..? లేక దోపిడీ దొంగనా..

**సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు**



దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతికి బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న లగచర్ల రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకువెళ్లడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఇంత కంటే దారుణం ఏముంటుందని ప్రశ్నించారు. రైతు హీర్యా నాయక్ ఉగ్రవాదా..? లేక దోపిడీ దొంగనా అని నిలదీశారు. రైతుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. వాళ్ళ భూములు గుంజుకుంటారు.. తిరగబడితే అరెస్టులు చేస్తారు.. వాళ్ళను ఉగ్రవాదులుగా భావిస్తూ అత్యంత క్రూరంగా వ్యవహరిస్తారని విమర్శించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం. ఇదేనా మీ ప్రజాపాలన అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. ముమ్మాటికి మీది ప్రజా కంటక పాలన.. రైతు కంటక పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రేవంత్ రెడ్డి క్రూర మనస్తత్వానికి నిదర్శనం : కేటీఆర్**

గుండె నొప్పి వచ్చిన రైతన్నకు సంకెళ్లు వేయడం దారుణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి క్రూర మనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు. హీర్యా నాయక్ కి గుండెల్లో నొప్పి వస్తే వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబ సభ్యులకు, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. సకాలంలో ఆసుపత్రికి తరలించకుండా అమానవీయంగా వ్యవహరించిందని విమర్శించారు.

గురువారం ఉదయం రెండోసారి మళ్లీ గుండెపోటు రావడంతో అతడిని సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్లారని పేర్కొన్నారు. ఆయనతో పాటు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం కూడా తీవ్రమైన ఇబ్బందుల్లో ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. నాయకుడు పట్నం నరేందర్ రెడ్డి కి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని వెల్లడించారు. గుండెపోటు వచ్చిన రైతుకు ప్రభుత్వం స్ట్రెచర్ మీదనో, అంబులెన్స్ మీదనో తీసుకురావాల్సి ఉండగా బేడీలు వేసి తీసుకురావడం శోచనీయమని అన్నారు. రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే నని స్పష్టం చేశారు. నూతన క్రిమినల్ చట్టం బిఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా, పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రయల్స్ ఖైదీల హక్కులను హరించడమేనని వెల్లడించారు

## మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌దే నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి



ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందనిమల్లు భట్టి విక్రమార్కతెలిపారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి సహకరించండి



-మొదటిపేజీ తరువాయి

మంత్రులకు వినతిపత్రాలు అందించనున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంపైన కేంద్ర పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి కేటాయించిన కోటా నిధులు మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలుస్తోంది.

# సంపాదకీయం

## నయా ఉదారవాదం మెరుగైనదా!

అన్ని విమర్శలూ మత విమర్శతో ప్రారంభం కావాలని మార్క్స్ ఒక సందర్భంలో అన్నాడు. అదే మాదిరిగా ఆర్థికాంశాలకు సంబంధించి ప్రస్తుత కాలంలో విమర్శ జీడీపీతో మొదలు కావాలి. జీడీపీ అనే భావనతో సహా, దానికి సంబంధించిన గణాంకాలు మొత్తం బూటకమే. ఆ ప్రాతిపదిక దోపిడీ అనే ఒక లక్షణాన్ని గుర్తించదు. ఉదాహరణకు: మొఘల్ చక్రవర్తి, అతడి అధికార గణం పొందే ఆదాయాన్ని దేశానికి వాళ్లు అందించిన సేవలకు ప్రతిఫలం అని జీడీపీ అంటుంది. వాళ్లు పొందే మొత్తాన్ని దేశపు మొత్తం చేసిన ఉత్పత్తికి అదనంగా కలిపి జీడీపీని లెక్కిస్తుంది. నిజానికి అది దేశ ఉత్పత్తి నుండి ఆ మొఘల్ చక్రవర్తి, తదితరులు చేజిక్కించుకున్న భాగమే. కాని దానిని కూడా ఉత్పత్తిలో భాగం అని లెక్కించడం ద్వారా రెండింతలుగా చూపిస్తుంది. ఇది తప్పు. కాని నయా ఉదారవాద సమర్థ కులు ఆ విధంగానే లెక్కించి ఆ కాలం చాలా గొప్పగా అభివృద్ధి చెందినట్టు చిత్రిస్తారు.అదే విధంగా నయా ఉదారవాద విధానాలకు పూర్వం ఉనికిలో ఉండిన (ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ నడిచిన) కాలంలో కన్నా నయా ఉదారవాద కాలంలో జీడీపీ వృద్ధిరేటు చాలా ఎక్కువగా ఉందని, అంతకు పూర్వపు కాలంలోని 40 ఏండ్లలో భారత దేశ ఆర్థిక పురోగమనం చాలా మందకొడిగా సాగిందని చెప్తూ నయా ఉదారవాద విధానాల కాలం లోనే దేశాభివృద్ధి వేగం పుంజు కున్నట్టు చెప్పుకుంటారు. ఒకానొక కాన్ఫరెన్సులో నేను, నా సహచరుడు సంయుక్తంగా సమర్పించిన పత్రాన్ని విమర్శిస్తూ ఐఎంఎఫ్ డైరక్టర్ ఇదే విధంగా నయా ఉదారవాద కాలంలోనే మన దేశ ఆర్థికాభివృద్ధి వేగంగా జరిగిందంటూ వ్యాఖ్యానించాడు. అయితే ఆ సందర్భంలో ఆయన జిడిపి గురించి ప్రస్తావించలేదు. 1960, 70 దశకాల్లో మన దేశంలో ఎక్కడ చూసినా ఎంతసేపూ అంబాసిడర్ కార్లు లేదా ఫియట్ కార్లు మాత్రమే కనిపించేవని, అదే నయా ఉదారవాద విధానాలు అమల్లోకి వచ్చాక చాలా స్టైలిష్‌గా ఉంటూ వేగంగా దూసుకుపోయే కార్లు కనిపిస్తున్నాయని అన్నారు. ఒక పేరున్న ఆర్థికవేత్త అయినప్పటికీ, ఆ ఐఎంఎఫ్ డైరక్టర్ సాంఘిక సంక్షేమం అంటే ఏమిటో అర్థం చేసుకోలేకపోయాడని నాకర్థమైంది.

అయితే జీడీపీ ప్రమాణాన్ని సమర్ధించే వాదనలను అంత తేలికగా తీసిపారేయకూడదు. ఉత్పత్తి అయిన సంపద ఏ విధంగా పంపిణీ అవుతోందన్న అంశాన్ని కాని, సాంఘిక సంక్షేమం ఎలా అమలౌతోందన్న అంశాన్ని కాని జీడీపీ సూచించదు. అందుచేత కేవలం జీడీపీనే కొలబద్దగా తీసుకుని నయా ఉదారవాద విధానాలు మెరుగైనవా లేక వాటికన్నా అంతకు మునుపు అమలు జరిగిన విధానాలే కాస్త నయమా అన్నది నిర్ధారించకూడదని నా అభిప్రాయం. నయా ఉదారవాద కాలంలో ఆదాయాల్లో అసమానతలు తగ్గకపోగా మరింత పెరిగాయని, దిగువ స్థాయి ప్రజల పరిస్థితులు మరింత దిగజారాయని మనకి ఇప్పటికే స్పష్టంగా తెలుసు. అందుచేత ఇక్కడ ప్రశ్న ఏమంటే నయా ఉదారవాద కాలంలో అత్యధిక ప్రజానీకం జీవన స్థితిగతులు అంతకు మునుపటి కాలంలో కన్నా మెరుగు పడ్డాయా లేక దిగజారాయా అన్నదే. నా అభిప్రాయం దిగజారాయనే. అంతేకాక, నయా ఉదారవాద కాలంలో జీడీపీ వృద్ధిరేటు నమోదైనదానిని కూడా అతిగా చేసి చూపించారు. చాలా మంది పరిశోధకులు సైతం ఈకాలంలో జీడీపీ వృద్ధిరేటును అతిగా అంచనాలు వేశారని, అందుచేత ఆర్థికవృద్ధి రేటును కూడా అతిగా అంచనా వేశారని వాదిస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వానికి గతంలో ముఖ్య ఆర్థిక సలహాదారుడిగా పని చేసిన అరవింద్ సుబ్రమణియన్ వారిలో ఒకరు. 2011 -12 నుంచి 2016-17 మధ్య కాలంలో భారతవేశపు వృద్ధి రేటు ప్రతీయేటా కనీసం 2.5 శాతం అదనంగా లెక్కించారని ఆయన అన్నారు. 2011-12లోనే జీడీపీ అంచనాలకు కొత్త ప్రాతిపదికను ఉపయోగించడం మొదలు పెట్టారు. ఇప్పటిదాకా అదే ప్రాతిపదికను కొనసాగిస్తున్నారు. అందుచేత అంతకు ముందు కాలంతో పోల్చితే నయా ఉదారవాద కాలంలో జీడీపీ వృద్ధిరేటు వాస్తవానికి 1 శాతం లేదా 1.5 శాతానికి మించదు. మరోపక్క ఆదా యాలలో అసమానతలు నిస్సందేహంగా పెరిగిపోయాయి. అంటే సామాన్య ప్రజల ఆదాయాలలో పెరుగుదల ఏమీ లేదన్నట్టే. అందుచేత ఆ సామాన్య ప్రజల కోణం నుంచి చూసినప్పుడు నయా ఉదారవాద కాలం సాధించిన విజయం ఏమీ లేదు. పైగా పెరిగిన అసమానతలు దేశంలోని ప్రజాతంత్ర వ్యవస్థల్ని, సమానత్వ విలువల్ని దెబ్బతీశాయి. అంతేకాదు. ప్రజల జీవన పరిస్థితులు దిగజారిపోయాయన్న విషయాన్ని ధృవపరిచే ప్రత్యక్ష ఆధారాలు మన దగ్గర ఉన్నాయి. 20వ శతాబ్దపు తొలి సంవత్సరాలలో (1900 తర్వాత) బ్రిటిష్ వారి పెత్తనంలో భారతదేశం ఉన్నప్పుడు తలసరి ఆహార ధాన్యాల లభ్యత 200 కిలోలు. మనకు స్వతంత్రం వచ్చేనాటికి అది కాస్తా 137 కిలోలకు పడిపోయింది. వలస పాలన కొనసాగిన ఆ 50 సంవత్సరాల కాలంలో ఏకంగా 31 శాతం పడిపోయింది! నయా ఉదారవాద పండితులు ప్రస్తుతం తూర్పారబడుతున్న కాలంలో (అంటే ప్రభుత్వ నియంత్రణతో ఆర్థిక వ్యవస్థ 1960 -1980 కాలం) ఇది 186.2 కిలోలకు పెరిగింది. ఇది తప్పకుండా గణనీయమైన పెరుగుదల. కాని 20వ శతాబ్దపు ప్రారంభ సంవత్సరాల నాటి స్థాయికి చేరలేదు. నయా ఉదారవాద విధానాలు అమలవడం తర్వాత 2008 వరకూ దీర్ఘకాలం పాటు తలసరి ఆహారధాన్యాల లభ్యత పడిపోతూ వచ్చింది. ఆ తర్వాత కొంతపెరిగి, 2019-20లో 183.14 కిలోలకు చేరింది. 1991 నాటి స్థాయిని 2020-21లో మాత్రమే దాటి 186.77 కిలోలకు చేరింది. 2021-22లో కాస్త పెరిగి 187.13 కిలోలకు చేరింది. ఆహారధాన్యాల లభ్యత అనేది అభివృద్ధిని మదింపు చేసే ఒక ముఖ్యమైన ప్రమాణం. ఆ ప్రమాణం రీత్యా చూస్తే ఎదుగూ బొదుగూ లేకుండా నయా ఉదారవాద కాలంలో స్తంభించి పోయింది. 2022-23లో కోవిడ్ సహాయం కింద తలా ఐదు కిలోలు అందించిన కారణంగా తలసరి ఆహార ధాన్యాల లభ్యత మరికాస్త పెరిగింది. అయితే దీనిని వృద్ధికి సంకేతంగా పరిగణిం చలేం. ఎందుకంటే ఉన్న ఆహార ధాన్యాల నిల్వలను కరగబెట్టి ప్రజలకు పంచారే తప్ప అదనపు ఉత్పత్తి ఏమీ సాధించలేదు. ఇప్పటివరకూ మనం ఆహారధాన్యాల సగటు లభ్యత ఆధారంగానే చర్చించాం. అందులో ఏయే తరగతులకు ఎంతెంత అందుతోంది అన్నది చూడాలి. ఒకపక్క ఆదాయాల్లో అసమానతలు పెరుగుతున్నప్పుడు అధి కాదాయ వర్గాల్లో ఆహారధాన్యాల లభ్యత, వినియోగం పెరుగుతుంది. అదే విధంగా అల్పాదాయ వర్గాల్లో ఆ లభ్యత, వినియోగం తగ్గుతాయి. ఫలితంగా అల్పాదాయ వర్గాల ప్రజలకు పౌష్టికాహారం అందకుండాపోతుంది. ఈ విష యాన్ని ధృవీకరించే ఆధారాలు ఉన్నాయి. 1970 దశకంలో అప్పటి ప్లానింగ్ కమిషన్ గ్రామీణ ప్రాంతాలలో 2200 క్యాలరీలు, పట్టణ ప్రాంతాలలో 2100 క్యాలరీలు శక్తిని ఇచ్చే ఆహారాన్ని ప్రతీ ఒక్క వయోజనులూ పొందగలిగి వుండాలని కనీస ప్రమాణాన్ని నిర్ణయించారు. అంతకు తక్కువ మోతాదులో పొందుతున్న వారంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టే పరిగణించారు. 1973-74 లో గ్రామీణ ప్రాంతాలలో ఆ కనీస ప్రమాణం ప్రకారం ఆహారం పొందలేక పోతున్నవారు 56.4 శాతం ఉండేవారు. 1993-94 నాటికి వారు 58 శాతం అయ్యారు. అంటే నయా ఉదారవాద విధానాలు అమలు అవడానికి మునుపు గ్రామీణ పేదరికం స్థాయిలో పెద్దగా మార్పు లేదు. పేదరికం పెరగనూ లేదు, తగ్గనూ లేదు అని చెప్పవచ్చు. ప్రమాదకరమైన రోగం ప్రబలినప్పుడు ఒక వ్యక్తి తన గ్రామంలో ఉండే భూతవైద్యుడి మీద ఆధారపడలేడు. ఆధునిక వైద్యాన్ని ఆశ్రయించక తప్పదు. ఆ సందర్భంలో రోజువారీ ఆహారం మీద పెట్టే ఖర్చు తగ్గించుకోవడం అనివార్యం. అతడు ఆధునిక వైద్యం మీద ఖర్చు చేయగలుగుతున్నాడు గనుక అతని ఆర్థిక స్థితి మెరుగుపడిందని నిర్ధారించలేం కదా. పైగా ఆధునిక వైద్యపు ఖర్చులు విచ్చలవిడిగా పెరిగిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. ఇంగ్లాండ్ చక్రవర్తి 7వ హెన్రీ ఒక గాయం అల్సర్‌గా మారి సెప్టిక్ అయినందువలన మరణించాడు. అప్పటికి యాంటీ బయాటిక్స్ ఇంకా కనుగొనలేదు. ఇప్పుడు ఒక సామాన్యుడు ఆ యాంటీ బయాటిక్స్‌ను వాడగలుగు తున్నాడు. కాబట్టి ఈ సామాన్యుడు ఆనాటి 7వ హెన్రీ చక్రవర్తి కన్నా మెరుగ్గా జీవిస్తున్నాడని ఎవరైనా అనగలరా? తన జీవితంలో ఎప్పటికప్పుడు మారుతూ వుంటే పరిస్థితులను బట్టి తన వినిమయాన్ని మార్చుకోవడం అనివార్యం. అయితే, ఆ క్రమంలో ఆహారధాన్యాల వంటి కనీస అవసరాల వినిమయాన్ని సైతం తగ్గించుకోవలసిన పరిస్థితి ఉందా? లేదా? అన్నదానిని బట్టి అతడి జీవన స్థాయి మెరుగు పడిందో లేదో నిర్ధారించగలం. ఇలా నిర్ధారించే క్రమానికి ఆహారధాన్యాల లభ్యత అన్నది ఒక స్పష్టమైన ప్రమాణం. ఆ లభ్యత తగ్గుతోందీ అంటే సామాన్యుల జీవన ప్రమాణాలు మెరుగుపడడం లేదనే లెక్క. నయా ఉదారవాద విధానాలకు పూర్వపు కాలంలో సామాన్యుల జీవన స్థితిగతులు ఎంతో కొంత మెరుగు పడ్డాయి. ఒకవైపు వారికి ఆహారధాన్యాల లభ్యతా పెరిగింది.

# రాజకీయాల్లో చెరగని ముద్ర

తేళ్ల లక్ష్మీకాంతమ్మ... ఈ పేరు ఈ తరం తెలుగు వారికి అంతగా తెలియక పోవచ్చు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఆరున్నర దశాబ్దాల క్రితం లోకసభకు ఎన్నికై...నెహ్రూ, శాస్త్రి లాంటి నాటి కాంగ్రెస్ అగ్ర నాయకుల అభిమా నాన్ని చూరగొని, తర్వాత ఇందిరా గాంధీ, పి.వి. నరసింహా రావు లాంటి ప్రధానులకు చేరువై, మహిళా పక్షపాతిగా పేరెన్నిక గన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ డిపాజిట్ రాని, ఒకనాటి కమ్యూనిస్టు కంచుకోట అయిన ఖమ్మం నుండి లోక సభకు పోటీ చేసి తొలి విజయం నమోదు చేసి, అదే ఊపులో మరో రెండు సార్లు విజయ దుందుభి మోగించి కాంగ్రెస్ జెండాను రెపరెప లాడించిన రికార్డు ఆమెదే.ఆమె రాజకీయ ఆరంగేట్రం ఎలా జరిగింది అంటే...1957లో తనకు ఎమ్మెల్యే టిక్కెట్ కావాలని కాంగ్రెస్ పార్టీని అడిగిన సందర్భంలో ఆమె భర్త ఒక ప్రభుత్వ అధికారి అయిన కారణం తో, ఆమెకు టికెట్ నిరాకరించారు. తాను ముందుగా భారత పౌరురాలినని, తర్వాతే అధికారి భార్యనని వాదించి, లాల్ బహదూర్ శాస్త్రిని మెప్పించి ఒప్పించి ఖమ్మం లోకసభ స్థాన టికెట్ పొందారు.అసలు కాంగ్రెస్ కు అంతకుముందు డిపాజిట్లు కూడా దక్కని సీటులో ఆమె పోటీ చేయడం, గెలవడం ఏమిటని చర్చల నేపథ్యంలో అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తి, ఔరా అనిపించి ఆ సీటులో గెలిచి చూపించారు తేళ్ల లక్ష్మీకాంతమ్మ. 1957, 1962, ఆ తర్వాత లోక్ సభ ఎన్నికల్లోనూ లక్ష్మీకాంతమ్మ వరుసగా మూడుసార్లు ఖమ్మం ఎంపీగా గెలిచారు. నెహ్రూ ప్రభు త్వంలో పార్లమెంటు కమిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలిగా పని చేశారు. అలాగే ఆమె తనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించి, అప్పటిదాకా సివిల్స్ లో మహిళ లకు ప్రవేశం లేని స్థితిలో, ఇందిరా గాంధీని ఒప్పించి సివిల్స్ లో మహిళ లకు అవకాశం లభించేలా చేశారు. మహిళలకు సమాన ఆస్తి హక్కు కోసం పార్లమెంటులో అనేక సార్లు మాట్లాడారు. 1972లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సభ్యురాలిగా మహిళలు, యువకులకు ఎక్కువ టిక్కెట్లు వచ్చేలా కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన తేళ్ల లక్ష్మీకాంతమ్మ 1924, జూలై 16న జోగులాంబ గద్వాల జిల్లా, ఆలంపూర్ లోని కమ్మ భూస్వా ముల కుటుంబానికి చెందిన వెంకట్ రెడ్డి - మంగమ్మ దంప తులకు జన్మించారు. 5వ తరగతి వరకు కర్నూలులో చదివి, గుడివాడలో ఎస్ఎస్ఎల్సీ, ఇంటర్మీడియట్ మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో, మచిలీ పట్నంలో బిఏ, బెనారస్ హిందూ విశ్వ విద్యా లయం నుండి 1971లో ఆర్థిక శాస్త్రంలో ఎం.ఏ పట్టా పొందారు. ఆమె 1944, నవంబరు 1న అనంతపురం జిల్లా అటవీ అధికారి టి.వి.సుబ్బారావును వివాహం చేసుకున్నారు.లక్ష్మీకాంతమ్మ ఖమ్మం నియోజక వర్గం నుండి 1957లో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికై, ఆ తర్వాత 1962లో, ఆ తర్వాత ఖమ్మం లోకసభ నియోజకవర్గం నుండి వరుసగా మూడుసార్లు ఎన్నికై 1977వరకు లోక్‌సభలో ఖమ్మంకు ప్రాతినిధ్యం వహించారు. 1967లో పార్లమెంటు బృందంలో సభ్యురాలిగా ఆస్ట్రేలియా పర్యటించారు. 1978లో జనతా పార్టీ తరఫున హైదరాబాదు నగరంలోని హిమాయత్ నగర్ శాసనసభా నియోజకవర్గం నుండి గెలుపొందారు. ఆమె తెలుగులో ప్రగతి పథంలో మహిళలు అనే పుస్తకాన్ని, ఆంగ్లంలో కో-ఆపరేషన్ టుడే అండ్ టుమారో అనే పుస్తకాల్ని ప్రచురించారు. బాద్షా ఖాన్ జీవితచరిత్రను తెలుగులోకి అనువదించారు.



తాను రాష్ట్రపతిగా ఎన్నిక కావడంలో తేళ్ల లక్ష్మీకాంతమ్మ పాత్ర కీలకమని తన జీవిత చరిత్రలో చెప్పుకున్నారు దివంగత రాష్ట్రపతి వి.వి.గిరి. ఇందిరాగాంధీకి ఆమెతో ఉండిన సాన్నిహిత్యం దృష్ట్యా, ఎన్నిసార్లు అడిగినా కేంద్ర మంత్రి పదవి స్వీకరించ లేదని, ఒక దశలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి ఇస్తామని ఇందిరా గాంధీ ప్రతిపాదించినా, ఆమె అంగీక రించక, మేధావి, అనుభవజ్ఞుడు అయిన పీవీ అయితేనే బాగుం టుందని చెప్పారని, పీవీ నరసింహా రావు ముఖ్యమంత్రి కావడానికి లక్ష్మీ కాంతమ్మ ఒక విధంగా కారణమని ఆ రోజుల్లో చెప్పుకునే వారు. ఇందిరాగాంధీకి అంత సన్నిహి తురాలు అయినా, ఇందిర విధించిన ఎమర్జెన్సీని తీవ్రంగా వ్యతిరేకించి, లక్ష్మీకాంతమ్మ కాంగ్రెస్ ను వీడి, జనతాపార్టీలో చేరి, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. హైదరాబాద్ లో హిమా యత్ నగర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. హైదరాబాద్ లో బీహెచ్ఈఎల్, కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్ట్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ రావడంలో ఆమెది కీలక పాత్ర అని చెబుతుంటారు. లక్ష్మీ కాంతమ్మ 1924 ఆగస్టు 1న జన్మించారు. 2007 డిసెంబర్ 13న 83 ఏళ్ల వయసులో మరణించారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు కెఎస్ శాస్త్రి

కొల్లూరు సత్యనారాయణ శాస్త్రి (కె.ఎస్.శాస్త్రి) ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు. గాంధీ సెంటర్ వ్యవస్థాపకుడు. గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి నాటి స్వాతంత్ర్య పోరాట అగ్ర నేత లకు సన్నిహితులు. బులుసు, దువ్వూరి, దుర్గాబాయి వంటి వారితో కలిసి ఉద్యమాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఆయన "విశాఖ గాంధీ"గా సుపరిచితుడు. కొల్లూరు సత్యనారాయణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా లోని పెద్దాపురంలో నవంబరు 1922లో జన్మించాడు. పాఠశాల విద్యను రాజమండ్రిలోనూ, కళాశాల విద్యను విజయనగరం లోనూ పూర్తిచేసాడు. ఆయన తండ్రి బ్రహ్మజీ రామశర్మ దేశభక్తుల కుటుంబానికి చెందినవాడు. బాల్యంలో శాస్త్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల ప్రభావానికి లోనయ్యాడు. బాల్యం నుండే స్వాతంత్ర్యోద్యమాలలో పాల్గొన్నాడు. బులుసు సాంబమూర్తి, దుర్గాబాయి దేశ్‌ముఖ్, దువ్వూరి సుబ్బమ్మ వంటి వారితో తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన ఉద్యమాలలో కలసి పనిచేసాడు. ఆయన క్విట్ ఇండియా ఉద్యమంలో చేసిన పోరాట క్రమంలో కరండ్లీపూర్ క్యాంపు వద్ద నాలుగు మాసాలు జైలు శిక్ష అనుభవించాడు. తరువాత జైలు నుండి విడుదలై జనవరి 1944లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ను స్థాపించాడు. దాని ఫలితంగా అయన గృహంపై పోలీసు రైడింగ్ జరిగి ఆ యూనియన్ నిషేధించ బడింది. ఏప్రిల్ 1944 లో ఆయన స్టేట్ స్టూడెంట్స్ కాంగ్రెస్ ను స్థాపించారు. ఆయన మహాత్మా గాంధీ కంటే నేతాజీ సుభాష్ చంద్రబోస్ నే ఎక్కువగా ఇతర యువకుల వలెనే యిష్టపడే వాడు.



కాలానుగుణంగా ఆయన మహాత్మాగాంధీ అహింసా పోరాటానికి దగ్గరయ్యాడు. పట్టుదల కలిగిన కాంగ్రెస్ సభ్యుల ప్రభావంతో ఆయన మార్క్సిజం పై దృష్టి సారించారు. కాంగ్రెస్ లో సోషలిస్టుగా మారారు. స్వాతంత్ర్యం తరువాత ఆయన జయప్రకాష్ నారాయణ యొక్క సోషలిస్టు ఉద్యమాలకు ప్రభావితుడైనారు. సామ్యవాదిగా ఆయన ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనేవారు. ఆయన ఆల్ ఇండియా ఎన్.ఎం.డి.సి వర్కర్స్ ఫెడరేషన్ కు 14 సంవత్సరాల పాటు జనరల్ సెక్రటరీగా పనిచేసారు. బొబ్బిలి సీతానగరం చక్కెర ఫాక్టరీ ఉదంతం మూలంగా ఆయన గ్రామీణ ప్రజానీకానికి దగ్గరయ్యాడు. ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలోని నిజాం షుగర్స్ చే నడపబడి, ప్రైవేట్ వ్యక్తుల పరం చేయడానికి వ్యతిరేకంగా 14 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షను చేపట్టాడు. ఆయన 1985 లో గాంధీ సెంటర్ స్థాపించడంతో గుర్తింపు పొందాడు. ఈ సంస్థ పేదరిక నిర్మూలన, గ్రామ స్వరాజ్యం, మత సామరస్యం పై వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహించారు. సదరు సంస్థ ద్వారకా నగర్ లోని బాపూ భవన్ లో గాంధీజీ జీవితం, తత్వం పై అనేక పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని కూడా నిర్వహించడం జరిగింది. గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధులతో ఆయనకు సాన్నిహిత్యం ఉండేది. వారితో కలిసి పని చేశారు. ముఖ్యంగా శాస్త్రిపై గాంధీ ప్రభావం ఎక్కువగా ఉంది. ఏం సాధించాలన్నా గాంధేయ మార్గమే శరణ్యమని ఆయన గట్టిగా నమ్మేవారు. జీవితాంతం అదే మార్గాన్ని ఆయన అనుసరించారు. అదే మార్గంలో వెళ్లాలని అందరికీ చెప్పేవారు. ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మద్దూరి అన్నపూర్ణయ్యకు స్వయాన బావమరిది. విశాఖ నగరంలో గాంధీ సెంటర్ వ్యవస్థాపక కార్యదర్శిగా 40 ఏళ్ళుగా ఉన్నారు. వివిధ ట్రేడ్ యూనియన్లకు నాయకుడిగా వ్యవహరించారు. ఆయన 2016 డిసెంబరు 13 న తన 95వ యేట మరణించారు.

# వృద్ధుల సంరక్షణ ఒక సవాలేనా?

భారతదేశంలో వృద్ధుల జనాభా అనూహ్యంగా పెరుగుతోంది. అరవై ఏళ్లు దాటిన వృద్ధుల జనాభా 2021 నాటికి మొత్తం జనాభాలో 10.1 శాతం ఉండగా, 2036 నాటికి 15 శాతానికి, 2050 నాటికి 20.8 శాతానికి పెరుగుతుందని 'ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023' అంచనాగా వెల్లడించింది. అయితే వృద్ధులకు తగినట్టు నగరాలు, గ్రామాల్లో వాతావరణం ఉండడం లేదు. నీరు, గాలి అంతా కలుషితమై చాలా సమస్యలను తెచ్చిపెడుతోంది. స్వల్ప, మధ్య ఆదాయ దేశాల్లోని ప్రజలు 89 శాతం కాలుష్యాన్ని భరిస్తున్నారు. కాలుష్య పీడిత ప్రాంతాల్లో వృద్ధుల బతుకు నరకయాతన అవుతోంది. నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో వాయు కాలుష్యం తో ఏటా 4.2 మిలియన్ల అకాల మరణాలు సంభవిస్తున్నాయని 2019లో చేపట్టిన అధ్యయనంలో వెల్లడైంది. హృదయ, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్‌లకు కారణమయ్యే కాలుష్య సూక్ష్మకణాల బారిన పడడం వల్లనే ఈ మరణాలు సంభవిస్తున్నాయని అధ్యయనాల్లో నిర్ధారణ అయింది. 60 ఏళ్లు దాటిన వృద్ధుల్లో కాలుష్యం వల్ల వారి దైనందిన జీవన కార్యకలాపాలు సాగడం లేదని ఒక కొత్త అధ్యయనం వెల్లడించింది. అమెరికాలో సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు సగటున 15,411 మందిపై నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయి. అరవై ఏళ్లు పైబడిన వారిలో కనీసం 48 శాతం మంది కాలుష్యానికి గురి కావడం వల్ల రోజువారీ కార్యకలాపాలను నిర్వహించ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అధ్యయనంలో తేలింది. వాయు కాలుష్య ప్రభావాన్ని పరిశీలిస్తే పర్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం2.5, మరియు పిఎం 102.5)తోపాటు నైట్రొజన్ డయాక్సైడ్ (ఎన్ఒ2) అధిక సాంద్రతలు వృద్ధుల దైనందిన కార్యకలాపాలకు తీవ్ర రిస్కు కలిగించేవిగా ప్రభావం చూపిస్తున్నాయి. వాయు కాలుష్యం వల్ల వచ్చే ఇబ్బందులను వృద్ధుల్లో చాలా మంది అంతగా పట్టించుకోవడం లేదు. పిఎం2.5, పిఎం 10, నైట్రొజన్ డయాక్సైడ్ వంటి వాయు కాలుష్య రేణువులను పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో మంటపుట్టి ఆక్సీకరణ ఒత్తిడికి దారి తీస్తుందని నగరాల్లో డాక్టర్లు వెల్లడించారు.శరీరం లోని కండరాలు నీరసపడి పోతాయని చెప్పారు. శ్వాసకోశ వ్యవస్థ మాత్రమే కాదు, శరీర వ్యవస్థ కూడా దెబ్బతింటుందని పేర్కొన్నారు. 65 ఏళ్లు కన్నా ఎక్కువ వయసు ఉన్న వారు అవయవ పనితీరులో, రోగ నిరోధక స్థితిస్థాపకతలో సహజమైన క్షీణతను అనుభవిస్తున్నారని చెప్పారు. ఈ వయసు వారు గుండె జబ్బులు, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, మధుమేహం వంటి వ్యాధుల పీడితులై గడుపుతున్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్వహించిన లాంగిట్యూడినల్ ఏజింగ్‌స్టడీ ఆఫ్ ఇండియా 2021 నివేదిక భారత దేశం లోని వృద్ధాప్య జనాభా ఎదుర్కొంటున్న పరిస్థితులు బయటపెట్టింది. ఈ నివేదిక ప్రకారం 75 శాతం మంది వృద్ధులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు.. ఇంకా 24 శాతం మంది డైలీ లివింగ్ కార్యకలాపాల్లో (ఎడిఎల్ ) కనీసం ఒక పరిమితిని కలిగి ఉన్నారు. 48 శాతం మందికి తమ దైనందిన వ్యవహారాల్లో ఎవరో ఒకరి సహాయం కావలసి వస్తోంది. కుటుంబాల ఆసరా లేక ప్రతి ముగ్గురిలో ఒకరు కుంగుబాటుకు గురవుతున్నారు. 32 శాతం మంది అసంతృప్తి జీవితాన్ని గడుపుతున్నారు. సామాజిక రక్షణకు సంబంధించి 18 శాతం మంది వృద్ధులకు మాత్రమే ఆరోగ్య బీమా ఉంటోంది, 28 శాతం మంది వృద్ధులకు రాయితీల గురించి తెలిసినా, 70 శాతం మంది వృద్ధులు రోజువారీ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడుతున్నారు. 78 శాతం మంది ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేకుండా జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో వృద్ధుల సంరక్షణ సేవలు అందించే ఎల్డర్ కేర్ స్టార్టప్ ( అంకుర పరిశ్రమ)లు తెరమీదికి వస్తున్నాయి. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి ఎదురైన తరువాత వృద్ధుల సంరక్షణ ఆయా కుటుంబాలకు ఒక సమస్యగా తయారైంది. అందువల్ల వృద్ధుల సంరక్షణ కేంద్రాలను ఆశ్రయించడం తప్పనిసరి అవుతోంది. ఈ సంరక్షణ కేంద్రాలన్నీ కేవలం సేవా సంస్థల్లా కాకుండా ఎంతో కొంత నగదు చెల్లింపుల ఆధారంగా పనిచేస్తుంటాయి. అయితే పేదలైన వృద్ధులకు ఈ ఎల్డర్ కేర్ స్టార్టప్‌ల నుంచి సాయం పొందడం సాధ్యం కాదు. ఎందుకంటే ఇవి ఒక విధంగా వాణిజ్యపరమైన సంస్థలు అయినందున ప్రతినెలా వారు ఛార్జీ చేసిన మేరకు డబ్బు వెచ్చించ వలసి వస్తుంది. ఆర్థికంగా స్థితిమంతులైన కుటుంబాలలో వృద్ధులను సంరక్షించడానికి ప్రయివేట్ రంగంలో అనేక స్టార్టప్(అంకుర పరిశ్రమ)లు ఉన్నాయి. పేషెంట్ కేర్, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్‌వరకు సకల సౌకర్యాలు సమర్ధవంతంగా ఇవి అందజేయగలుగుతాయి.వైద్యులు, నర్సులు అందుబాటులో ఉండి వృద్ధుల ఆరోగ్యభద్రతను నిర్వహిస్తుంటారు. పాశ్చాత్య దేశాల్లో ఒంటరి వారైన వృద్ధులకు ఈ స్టార్టప్ కేర్ సెంటర్ల ద్వారా సంరక్షణ అందించాలంటే నెలకు రూ.90,000 వరకు ఖర్చు చేయవలసి వస్తుంది. అలాగే వృద్ధులైన తల్లిదండ్రులకు సంరక్షణ కోసం నెలకు రూ.2 లక్షల వరకు భరించవలసి వస్తుంది. రానున్న 30 ఏళ్ల లో ఈ ఖర్చు అమాంతంగా పెరిగే అవకాశం ఉంది. మనదేశంలో వృద్ధుల సంరక్షణ కేంద్రాలు సేవా దృక్పథంతో నామమాత్రంగా నెలకు రూ.15,000 నుంచి 25,000 వరకు ఛార్జి చేస్తున్నాయి. అయినా ఆమేరకు కూడా చెల్లించలేని నిరుపేద వృద్ధులు దేశంలో చాలా మంది ఉన్నారు. సగటు భారతీయులకు ఈ సేవల ఖర్చు తగ్గించాలనుకోవడం ఒక సవాలే. వృద్ధుల సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురాడానికి ఆర్థిక అడ్డంకులను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పరంగా వయోవృద్ధుల సంరక్షణకు, ఆరోగ్య భద్రతకు తగిన ప్రణాళికలు అమలు చేయడం తప్పనిసరి అని సామాజిక సేవా సంస్థలు సూచిస్తున్నాయి.

# పంటలలో సోకే చీడపీడల నివారణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి








**తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నా రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 12** వాతావరణం మార్పుల కనుగుణంగా పంటలలో సోకే చీడపీడల నివారణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నా రెడ్డి శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. "రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ప్లాంట్ పాథాలజీ అండ్ ఇన్నోవేటివ్ అప్రోచెస్ ఇన్ ప్లాంట్ డిసీజ్ మేనేజ్ మెంట్ (ర్యాపిడ్)" అన్న అంశంపై రెండు రోజులపాటు నిర్వహిస్తోన్న జాతీయ సదస్సు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో రెండు రోజులపాటు జరగనున్న ఈ సదస్సును ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఫైటో పాథలాజికల్ సొసైటీ (సెంట్రల్ జోన్),దక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ ఫాథాలజీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ....ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన కృత్రిమమేధ,మిషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలను సస్యరక్షణలో వినియోగించుకోవాలని సూచించారు. ఆహార, పోషణ, భద్రత కల్పించడంలోనూ వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ వంతు కృషి జరపాలన్నారు. ప్లాంట్ పాథాలజిస్ట్ లే మొక్కల డాక్టర్లని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ కే. గోపాల్,శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజి రెడ్డి, గుంటూరు లాంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మి ప్రసంగించారు.పంటకోత అనంతర నష్టాలను తగ్గించడంపై ప్లాంట్ పాథాలజీ శాస్త్రవేత్తలు దృష్టి నిలపాలని కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్.రాజిరెడ్డి సూచించారు.మల్టీ డిసిప్లినరీ అప్రోచ్ ప్రస్తుత అవసరమని ఆయన చెప్పారు. పర్యావరణ సమతుల్యతలు పాటించాలన్నారు. ప్లాంట్ పాథాలజీ రంగం మరింత ఆధునికతను సంతరించుకోవాల్సిన అవసరం ఉందని,ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మి అన్నారు. వివిధ పంటలను సోకే రోగాల నిర్ధారణ, నివారణకు కూడా రిమోట్ సెన్సింగ్ అధ్యయనం ఎంతో అవసరమని ఆమె తెలిపారు. పలు విభాగాలకు చెందిన శాస్త్రవేత్తలు అందరూ కలిసి పనిచేయడం వల్ల సస్యరక్షణలో మెరుగైన ఫలితాలు సాధించగలమని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కే.గోపాల్ అభిప్రాయ పడ్డారు. అంతకుముందు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జే.సత్యనారాయణ ప్రసంగించారు. ప్లాంట్ పాథాలజీ రంగంలో చేపట్టాల్సిన పరిశోధనలు వాటి అవసరాలను వివరించారు.ఈ రెండు రోజుల సదస్సు ముఖ్య ఉద్దేశాలను, చేపట్టనున్న ప్రధాన చర్చల గురించిన నివేదికను ఇండియన్ ఫైటో ప్లాంట్ ఫాథాలాజికల్ సొసైటీ (సెంట్రల్ జోన్) అధ్యక్షుడు డాక్టర్ విద్యాసాగర్ వివరించారు.డాక్టర్ జి.రాజేష్ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 150 మంది ప్లాంట్ పాథాలజీ విభాగం శాస్త్రవేత్తలు పీజీ, పీహెచ్ డి విద్యార్థులు,వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు,ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ఢిల్లీ గడ్డపై సమర శంఖారావం బీసీల ధర్నా






**శివంపేట్,డిసెంబర్12 (సూర్యరేఖ)**ఽమెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు అవార్డు గ్రహీత రాష్ట్ర బీసీ నాయకులు బండారి గంగాధర్ ఢిల్లీలో బీసీ నాయకులతో కలిసి జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేపట్టారు.చట్టసభల్లో బీసీల వాటకై మేమెంతో మాకంత నినాదంపై జనగణలో కులగన జరపాలనే నినాదంపై వారు ఢిల్లీ గడ్డపై ప్రసంగించడం జరిగింది. 77 ఏళ్ల స్వతంత్ర పోరాటంలో కుల గణన పోరాటంలో భాగంగా బీసీల హక్కులకై పోరాటం చట్టసభల్లో నిర్వహించి బీసీలకు అన్యాయం జరగకుండా ఎవరు వాటా వాళ్లకు ఇవ్వాలని వారు ప్రసంగించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు చిరంజీవి,హిందూ బిసి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్ధిశ్వర్ ఆజాద్, తెలంగాణ తొలి స్పీకర్ మధుసూదనాచారి,ఓయూ స్టూడెంట్ ఆర్గనైజర్ కిరణ్,బిసి సోషల్ ఆర్గనైజర్ పిడికిలి రాజు,మున్నూరు కాపు అధ్యక్షులు పుట్టం పురుషోత్తం, తెలంగాణ మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ రవిచంద్ర,కె.వి గౌడు,బీసీ రాష్ట్ర నాయకులు స్వామి,బీసీ నాయకులు శంభుని రాజకుమార్ గౌడ్, బీసీ నాయకులు కుమ్మరి నాగరాజు,తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# అర్బన్ పార్క్ నిర్మాణానికి ఎమ్మెల్యే రోహిత్ రావు శంకుస్థాపన



**రామాయంపేట,డిసెంబర్11(సూర్యరేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గురువారం ఆ శాఖ ఆధ్వర్యంలో నగర వన యోజన పథకం ద్వారా ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్క్ నిర్మాణానికి ఎమ్మెల్యే రోహిత్ రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు అటవీ ప్రాంతంలో ఆయన మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మొక్కలు నాటి చెట్లను సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.అర్బన్ పార్క్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కావడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన అధికారులతో అక్కడే మాట్లాడారు.. అంతకుముందు పక్కన పేట గ్రామంలో ప్రతి వీధిలో బైక్ పై తిరుగుతూ ప్రతి ఉన్న సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ. జోజి, రామాయంపేట ఫారెస్ట్ రేంజర్ విద్యాసాగర్,మెదక్ కు చెందిన సుభాష్ చంద్రబోస్,మేడి గణేష్ ,భరత్ రామ్,తాజా మాజీ ఎంపీటీసీ నాగులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, యుగంధర్,ఎనిశెట్టి అశోక్ గుప్తా,కుమార్ సాగర్, చింతల స్వామి,డాక్టర్ స్వామి,హనుమంతరావు, రామ్ రెడ్డి, బన్సీ నాయక్,అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తపస్ ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ..




**నిజాంపేట,డిసెంబర్12(సూర్యరేఖ)**పిఆర్సి నీ వెంటనే ప్రకటించాలని,పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలని,317 బాధితులకు స్థానికత ఆధారంగా వారి వారి జిల్లాలకు కేటాయించాలని కోరుతూ నిజాంపేట మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్-టిపియూఎస్) జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుకన్య ఈనెల 17న ఇందిరా పార్క్ లో జరిగే ధర్మాగ్రహ దీక్షలో పాల్గొనేందుకు ఉపాధ్యాయులందరూ విచ్చేయాలని కోరుతూ గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉమ్లా నాయక్,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్,సంఘ నాయకులు రవీందర్ రెడ్డి,అర్జున్, వెంకటస్వామి,ఆలీ సుచరిత రాణి,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత..




**నిజాంపేట,డిసెంబర్12(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన పున్న అగవ్వ,కు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు మండల గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్,మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ,బాగాగౌడ్,పెద్దపైడి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**శివంపేట్,డిసెంబర్12 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని చండీ గ్రామంలో చాకలి పార్వతమ్మ కుటుంబనికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యంరెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు,బీఆర్ఎస్ నాయకులు నర్సారెడ్డి, చాకలి మల్లయ్య, చాకలి బిక్షపతి, రాములు, మీయ్యడి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## భరతనాట్య కళలో అబ్బురపరుస్తున్నా చిన్నారి కోట సాయి మనోజ్ఞ.



**పెద్దపల్లి,డిసెంబర్ 12(సూర్యరేఖ)** బెల్లంపల్లికి చెందిన కుమారి కోట.సాయి మనోజ్ఞ సంప్రదాయ భరతనాట్య కళలో అబ్బురపరుస్తున్నారు.చిన్న వయసు నుంచే నేర్చుకున్న విద్యలో విశేషంగ ఆకట్టుకుంటున్నారు.2021 నుంచి.కుమారి సాయి మనోజ్ఞ బెల్లంపల్లిలో నాట్య గురువు పేరాల అర్చన జయప్రకాష్ వద్ద 2021 నుండి కూచిపూడి నృత్యం నేర్చుకుంటున్నారు.అప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్నో ప్రదర్శనలు చేసి అవార్డులు,సర్ఫికేట్స్ పొందారు.అవార్డులు ప్రశంసలు ప్రపంచ కూచిపూడి దినోత్సవం సందర్భంగా చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో ప్రదర్శన ధ్రువీకరణ పత్రం, మెడల్,షీల్డ్ పొందారు.తెలుగు యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో నంది అవార్డు అందుకున్నారు.శ్రీ కళవేదిక వారు నిర్వహించిన గిన్నీస్ రికార్డు 24 గంటలు నాన్ స్టాప్ కార్యక్రమంలో పాల్గొని సర్టిఫికేట్ పొందారు.చదువుతో పాటు నృత్య కళలో రాణిస్తుంది. ప్రస్తుతం కాసిపేట మోడల్ స్కూల్ లో విద్యను అభ్యసిస్తుంది.చదువులోనూ వారి క్లాసుల్లో ఉత్తమ స్థానంలో నిలుస్తూ ఆయా ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకుంటూ మంచి మార్కులు తెచ్చుకుంటున్నారు.

# అయ్యప్ప మాల ధరించడం అంటే ఎన్నో జన్మ జన్మల పుణ్యఫలం




## అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ.. తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,డిసెంబర్ 12** స్వామి అయ్యప్ప..శరణం అయ్యప్ప..మణికంఠ మందారం..గురుస్వాములు బంగారం అంటూ కరిమళవాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూ గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ ప్రేమావతి పేట్ బస్తీల్లోని పాండురంగ స్వామి దేవాలయంలో ఆవరణలో మండల మహాపడి పూజామహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామియే శరణం అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో గురువారం ప్రాంతమంతా మారుమోగింది.గురు స్వామి సత్యనారాయణ ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజను కన్నుల పండుగగా జరిపించారు.శబరిమలై సన్నిధిని తలపించేలా ప్రత్యేక అలంకరణ చేశారు.అష్టాదశ కలశాలతో..అయ్యప్ప స్వామికి పంచా మృతాభిషేకం చేసి కనుల పండుగగా అయ్యప్ప మహా పడిపూజను నిర్వహించారు.అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.స్వామి 18 మెట్ల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అయ్యప్ప, గణపతి,కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు.కిస్మత్ పూర్ భజన బృందం సి.బాబు ఆధ్వర్యంలో స్వాములు శరణు ఘోషల మధ్య భజనలు,కీర్తనలు పాడుతూ ప్రత్యేక పడిపూజ చేశారు.అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారు మోగింది.అయ్యప్ప అభిషేకం అలంకరణ ప్రత్యేక పూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధరించడం అంటే ఎన్నో జన్మ జన్మల పుణ్యఫలం అని అన్నారు. స్వామివారి ఆజ్ఞ లేనిది ఏది కూడా జరగదన్నారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యా త్మిక భావన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, అయ్యప్ప స్వాములు సంజీవ,ప్రేమ్ సాగర్ స్వామి గురు స్వామి, గోల్కొండ రాజ్ కుమార్ గురు స్వామి, టి.భవాని, ప్రవీణ్, నవీన్, ప్రశాంత్, శ్రీనివాస్ గోల్కొండ రాజ్ కుమార్, పాండురంగ స్వామి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోకాపేట్ లో ఈనెల 14వ తేదీన దొడ్డి కొమరయ్య కురుమ ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవం...



**గండిపేట్,డిసెంబర్ 12** కోకాపేట్ లో ఈనెల 14వ తేదీన దొడ్డి కొమరయ్య కురుమ ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కురుమ కులస్తులంట పెద్ద ఎత్తున హాజరుకావాలని కార్పొరేషన్ కురుమ సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్ కుమార్ కురుమ కోరారు.గురువారం బండ్లగూడ సంధ్యానగర్ లో జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కోకాపేట్ లో కొత్తగా నిర్మించిన భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు,ఇతర ప్రతినిధులు,కురుమ సంఘం రాష్ట్ర జిల్లాల మండలాల నాయకులు హాజరవుతారన్నారు. బండ్లగూడ కార్పొరేషన్ నుండి పెద్ద ఎత్తున ప్రారంభోత్సవానికి తరలి వెళ్దామన్నారు.ప్రతి గడప నుండి కులస్తులు కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం సభ్యులు అనంతరాజు లక్ష్మణ్, మనోహర్, మల్లేష్, పి.రమేష్, ఆంజనేయులు, విజయ్, కృష్ణయ్య, మల్లేశం, సత్యనారాయణ, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువపత్రాలను కలిగి ఉండాలి..

**నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి**




**నిజాంపేట,డిసెంబర్ 12(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు తప్పకుండా సీటు బెల్ట్ ధరించాలన్నారు.అలాగే ఆర్.సి,లైసెన్స్,ఇన్సూరెన్స్,తప్పనిసరి కలిగి ఉండాలన్నారు.వాహనానికి సంబంధించిన పేపర్లు వెంట ఉంచుకోవాలని వాహనదారులు సూచించారు, 18 సంవత్సరాలలోపు లైసెన్స్ లేని వారికి వాహనాలను ఇవ్వరాదని,ఒకవేళ మైనర్ బాలురు వాహనాలు నడిపితే వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తల్లిదండ్రులకు సూచించారు.లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, కానిస్టేబుల్ రజాక్, నవీన్, వినోద్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులు



**కొల్చారం,డిసెంబర్12(సూర్య రేఖ)**కొంగోడు గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని కొంగోడు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.4 లక్షల నిధులతో సీసీ రోడ్డు నుంచి హనుమాన్ దేవాలయం వరకు మంజూరైన సీసీ రోడ్డును ఆయన ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తుపాకుల గోపాల్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు వేమారెడ్డి,విజయభాస్కర్ రెడ్డి,బీఆర్ఎస్ మండల నాయకులు తుపాకుల నర్సింలు,సాలే లక్ష్మయ్య, వంజరి వెంకటేశం,శ్రీనివాస్ రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో సక్సెస్ స్టడీ సర్కిల్ సెంటర్ ప్రారంభం

**నిరుద్యోగ యువత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి..**
**మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు పిలుపు**



**యాచారం,డిసెంబర్12(సూర్యరేఖ)** నిరుద్యోగ యువత సక్సెస్ స్టడీ సర్కిల్ సెంటర్ ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. నందివనపర్తి గ్రామానికి చెందిన గౌర శ్రీనివాస్,నవీన్ కుమార్ యాచారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సక్సెస్ స్టడీ సర్కిల్ సెంటర్ ని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,మూడేడ్ల వెంకటరెడ్డి స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుద్యోగులు ఉన్నత చదువులు చదివి స్టడీ సర్కిల్ సెంటర్ కోసం హైదరాబాద్ పోయి వేలు ఖర్చుపెట్టే బదలు మన యాచారంలోనే స్టడీ సర్కిల్ ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు.ఈ అవకాశాన్ని యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ స్టడీ సర్కిల్ సెంటర్ లో కోచింగ్ తీసుకున్న యువకులు ఉద్యోగాలు సంపాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ అరవింద్ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు నర్రె శ్రీశైలం,సాజిద్,షాహిద్,రాజారెడ్డి, పాండు, జంగయ్య, యాదగిరి, ప్రశాంత్, లడ్డు, సుఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత..

**ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్**




**ఇబ్రహీంపట్నం,డిసెంబర్12(సూర్యరేఖ)** గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఎలాంటి అవసరం వచ్చిన ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు రమేష్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం తూలేకలన్(పెత్తుల్లా) గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పేదింటి కుటుంబాలకు చెందిన బండి మైసమ్మ గ్రామ పంచాయతీ సిబ్బంది కూతురు వివాహానికి,మరణించిన నాగటి నరెయ్య కుటుంబాలకు తల 50 కిలోలు బియ్యం,కొంత డబ్బు సహాయం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో ఎవరికి ఇబ్బందులు ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ప్రజలకు సేవ చేయడానికి ముందు వరుసలో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ,దాసు వెంకటేశ్, యాదయ్య, పండు,మహేందర్ కుమార్,రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైనార్టీ కాంగ్రెస్ యువ నాయకులు పత్రుసబ్ సయ్యద్ జన్మదిన వేడుకలు



**ఆందోల్,డిసెంబర్12(సూర్య రేఖ)** రాయికోడ్ మండలం మైనార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పత్రుసబ్, కంజమాల్పూర్ గ్రామ యూత్ అధ్యక్షులు సయ్యద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో సింగితం యువనాయకులు ప్రశాంత్ పాటిల్, కంజామల్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, మైనార్టీ రాయికోడ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హాఫీజ్ పటేల్లు పాల్గొని సయ్యద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్‌కట్ చేసి ఒకరికొకకరు ఆలింగనం చేసుకొని ప్రేమ ఆప్యాయతల తో స్వీట్లు తినిపించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..సయ్యద్ ఆ దేవుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా చూడాలని ఆకాంక్షించారు.

# ముగిసిన సీఎం కప్పు క్రీడా పోటీలు




**రామయంపేట,డిసెంబర్12(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపల్ పట్టణంలో సీఎం కప్ క్రీడా పోటీలు మూడు రోజుల నుంచి క్రీడా పోటీలు నిర్వహించగా చివరి రోజు వాలీబాల్ కబడ్డీ కోకో ఫుట్ బాల్,యోగా అథ్లెటిక్స్ విభాగాలలో విజేతలకు బహుమతులను ఎమ్మార్వో రజనీకుమారి,కమిషనర్ ఎం దేవేందర్,ఎస్సై బాలరాజు, ఎంఈఓ శ్రీనివాస్ లు అందజేశారు.మండల మున్సిపల్ స్థాయి అధికారులు,పీఈటీలు తదితరులు విజేతలకు 132 బహుమతులను అందజేశారు.ఎంపికైన వారిని మరికొన్ని రోజులలో జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

## ఆరో వార్డు కౌన్సిలర్ దేమె యాదగిరి



**రామయంపేట డిసెంబర్ 12(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో వార్డు కౌన్సిలర్ దేమే యాదగిరి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆరో వార్డుకు చెందిన పి.సౌమ్య నవీన్ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో 46 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ దేమే యాదగిరి మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా నిరుపేదలకు ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ ఆర్థిక సాయం అందిస్తూ కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేమే యాదగిరి, ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఎంట్రీ వేగంగా పూర్తి చేయాలి




**తప్పులు లేకుండా సర్వే డాటా ఎంట్రీ చేయాలి..**
**సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ డేటా ఎంట్రీని పరిశీలించిన..**
**దక్షిణ మండలం జోనల్ కమిషనర్ వెంకన్న,సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే.రవికుమార్**



**రాజేంద్రనగర్,డిసెంబర్ 12** తప్పులు లేకుండా సర్వే డాటా ఎంట్రీ చేయాలని దక్షిణ మండలం జోనల్ కమిషనర్ వెంకన్న అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవులపల్లి డివిజన్ కాటేదాల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని గురువారం దక్షిణ మండలం జోనల్ కమిషనర్ వెంకన్న,సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే.రవికుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.సమగ్ర కుటుంబ సర్వే డాటా ఆన్లైన్లో నమోదు చేసిన ఎంట్రీ డేటాను పరిశీలించారు.అనంతరం డివిజన్ల వారీగా పకడ్బందీగా ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేయాలని ఆదేశించారు.అలాగే డివిజన్ లో ఉండాల్సిన డాటా కంటే ఎక్కువ మంది నమోదు అయినట్లయితే జాబితాను మళ్లీ యథావిధిగా సరి చేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎంట్రీ చేయాలని ఆదేశించారు.ప్రతీ రోజు ఎంట్రీ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు.సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను సునిశితంగా పరిశీలించారు.డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని అన్నారు.సర్వే డేటా ఎంట్రీ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్లైన్ లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## అక్రమ గంజాయి రవాణా కేసులో నిందితుడు అరెస్ట్..



**రామాయంపేట,డిసెంబర్11(సూర్యరేఖ)** అక్రమ గంజాయి రవాణా కేసులు నిందితుడిని అరెస్ట్ చేసినట్లు రామాయంపేట సిఐ వెంకట్ రాజా గౌడ్ తెలిపారు.గురువారం రామాయంపేట పోలీస్ స్టేషన్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 19వ తేదీన 44వ జాతీయ రహదారి రామాయంపేట బైపాస్ రోడ్ లో ఒక కారు ప్రమాదానికి గురై అందులోని వ్యక్తులు పారిపోయారు.పోలీసులు కారును తనిఖీ చేయగా అందులో సుమారు 90 కిలోల రెండు గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి.దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమిత్ కుమార్ ని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్ తరలించారు.అతడు ఇచ్చిన సమాచారం మేరకు మరో ఇద్దరు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సిఐ వెంకట్ రాజా గౌడ్ తెలిపారు.ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేసిన సేవించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి విక్రయించినట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## అఖిలపక్ష నాయకులతో సమావేశమైన ఎంపీడీవో



**యాచారం,డిసెంబర్12(సూర్యరేఖ)**యాచారం మండల అఖిలపక్ష నాయకులతో యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ...పంచాయతీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ డ్రాఫ్ట విడుదల చేసినట్లు తెలిపారు.గ్రామ పంచాయతీలో పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన వివరాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వివరాలను ఫైనల్ చేసినట్లు తెలిపారు.అయా గ్రామాల్లోని రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సహకరించాలని కోరారు.ఒటర్ లిస్టును సైతం అందుబాటులో ఉంచామని అన్నారు.పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ పార్టీ నాయకులు రాజునాయక్,కొండాపురం శ్రీశైలం,బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవిందర్,యాదగిరిరెడ్డి,ఎంపిఓ శ్రీలత,సూపరిండేంట్ శైలజ,వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

## ఆసుపత్రి నుంచి మోహన్ బాబు డిశ్చార్జ్..

**జల్ పల్లిలోని తన నివాసానికి చేరుకున్న నటుడు మోహన్ బాబు**



**రాజేంద్రనగర్,డిసెంబర్ 12**కుటుంబ కలహాల మధ్య తీవ్ర అనారోగ్య సమస్యలతో అడ్మిట్ అయిన ప్రముఖ నటుడు మోహన్ బాబు హైదరాబాద్‌లోని కాంటినెంటల్ హాస్పిటల్ నుండి గురువారం మధ్యాహ్నం 2 గంటలకు డిశ్చార్జ్ అయ్యారు.అనంతరం నేరుగా పహాడీ షరీఫ్,జల్ పల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు.నటుడు మంగళవారం రాత్రి తీవ్రమైన శరీర నొప్పులు,స్పృహ కోల్పోవడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు.అతని ఎడమ కన్ను కింద కూడా గాయమైంది.అధిక రక్తపోటు,అతని హృదయ స్పందనలో హెచ్చుతగ్గులు ఉన్నాయని వైద్యులు వెల్లడించారు.మీడియా ప్రతినిధిపై దాడికి సంబంధించి పోలీసులు అతనిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినందున,నటుడికి చట్టపరమైన సమస్యలు కొనసాగుతున్నాయి.

# సమాజంలో నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం..




**ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి..**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**




**శంషాబాద్,డిసెంబర్12** ఉద్యోగ జీవితంలో బదిలీ సహజమని బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు శంషాబాద్ మండలంలోని పాఠశాలకు ఎనలేని సేవలు చేసారని,మంచి ఫలితాలు తీసుకువచ్చారని అందరూ గర్వించే మంచి దేశభక్తి,జాతీయ భావాలు కలిగిన విద్యార్థులను తయారు చేశారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్‌లోని పాఠశాలలో పని చేసి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని,ఉపాధ్యాయుల ఓయాసిస్ పాఠశాలలో పీఆర్టీయూ సౌజన్యంతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. ఉపాధ్యాయులను సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలు కప్పి, మెమోంటోలు ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ సుష్మా మహేందర్ రెడ్డి,మండల విద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం..

**తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ కోసం ఎంత కష్టమైనా భరిస్తా..**
**పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకొని పని చేస్తా..**
**రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొండకళ్ల నాగేందర్ రెడ్డి**





**రాజేంద్రనగర్,డిసెంబర్12** రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొండకళ్ల నాగేందర్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ ఎల్లుగంటి మధుసూదన్ రెడ్డి,చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీమ్ భరత్,తెలంగాణ రాష్ట్ర ఫిషర్ మెన్ చైర్మన్ మెట్టు సాయిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు కొండకళ్ల నాగేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.యువజన కాంగ్రెస్ ను రంగారెడ్డి జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు శ్రమించాలని ఆయనకు సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...తాను కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను, కార్యక్రమాలతో పాటు అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు.గత బీఆర్ఎస్ పాలనకు,కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు మధ్య ఎంతో తేడా ఉందని,ప్రజలు కాంగ్రెస్ ను పూర్తిగా విశ్వసిస్తున్నారని తెలిపారు.తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ కు రుణపడి పని చేస్తానన్నారు.యువత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని,జిల్లాల్లో ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కేడర్ బలోపేతమే తమ ప్రధాన లక్ష్యమని,ఈ మేరకు పార్టీ శ్రేణులను కలుపుకొని పని చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఉత్సాహాన్ని కలిగిస్తాయి.





## విద్యార్థి దశలో చదవు,క్రీడలను సమాన దృకృథంతో చూడాలి..

## సీఎం కప్ ప్రారంభోత్సవంలో తహసిల్దార్ బొమ్మ రాములు,విద్యాధికారి శంకర్ రాథోడ్ లు

**రాజేంద్రనగర్,డిసెంబర్12** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఉత్సాహాన్ని కలగజేస్తాయని రాజేంద్రనగర్ మండల తహశీల్దార్ బొమ్మ రాములు,మండల ఎంఈఓ శంకర్ రాథోడ్ అన్నారు.విద్యార్థి దశలో చదువును,క్రీడలను సమాన దృకృథంతో కొనసాగించాలని సూచించారు. గురువారం రాజేంద్రనగర్ మండల స్థాయిలో సీఎం ఛాంపియన్ షిప్ ఆటల పోటీలను శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చిన్నప్పటి నుంచే చదువుతో పాటు క్రీడలపైన విద్యార్థులు దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలంటే వారికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.వారు ఎలాంటి పోటీలో అయినా నిర్భయంగా, ఉత్సాహంగా పాల్గొనే అవకాశాన్ని, వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.ఇలా విద్యార్థిలో దాగి ఉన్న నైపుణ్యం వెలికితీయడంతో పాటు మన ప్రతిభను చాటడానికి అవకాశం లభిస్తుందని వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సీఎం చాంపియన్ షిప్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగిం చుకోవాలని సూచించారు. విద్యార్థినీ,విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి దేశానికి మంచిపేరు తీసుకు రావాలన్నారు.ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడి న వారు నిరుత్సాహం చెంద కుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు.విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. అనంతరం గెలుపొందిన వారికి తహశీల్దార్ రాములు మెడల్స్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాలు రూపాదేవి, గవర్నమెంట్ హైస్కూల్ జీహెచ్ఎం సుగుణ,జోనల్ ఇంచార్జి గంగ్యా నాయక్,పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి,పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు సుదర్శన్, యూటీఎఫ్ అధ్యక్షులు యాదగిరి, ఎస్‌టీఎఫ్ అధ్యక్షులు జనార్ధన్ చారి,పీడీ రంగారెడ్డి, జ్యోతి, బాలస్వామిరెడ్డి,ప్రైవేట్ పాఠశాలల పీఈటీలు దేవేందర్, విద్యార్థులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



## నల్లంపల్లి మైబు సుభాన్ల దర్గా దగ్గర నూతన వస్త్రాలంకరణ మహోత్సవం..





**అందోల్,డిసెంబర్12(సూర్య రేఖ)** నల్లంపల్లి గ్రామ ముదిరాజ్ అధ్యక్షులు బర్దిపూర్ మాణిక్యం నిర్మల దంపతుల కుమార్తెల నూతన వస్త్రధారణ కార్యక్రమం అంగరంగ వైభావంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు మండలంలోని ముదిరాజ్ బంధువులు,మిషన్ భగీరతా కార్మికులు,గ్రామ ప్రజలు కులమతలకు అతీతంగా భారీగా గ్రామ ప్రజలు హాజరై మాణిక్యం నిర్మల కుమార్తెలను దీవించి వారి కుటుంబంపై ఆదేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని,కరుణకటాక్షలతో చూడాలని ప్రతిఒక్కరు అక్షింతలతో ఆశీర్వదించారు.అన్నదానం కార్యక్రమంలో భోజన తాంబూలాను స్వీకరించి వెళ్యారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ముదిరాజ్ మాణిక్యం దంపతులు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ ఆత్మలింగంను సన్మానించిన మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ ఛైర్మన్ దయాకర్ రాజు



**శంకర్‌పల్లి,డిసెంబర్12 (సూర్యరేఖ)** శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగంను గురువారం శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ ఛైర్మన్ దయాకర రాజు స్వామి ఆయనను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా దయాకర్ రాజు మాట్లాడుతూ... ఆలయాల అభివృద్ధి కొరకు ఆత్మలింగం ఎనలేని కృషి చేశారని కొనియాడారు.సమాజ శ్రేయస్సు కొరకు మాజీ సర్పంచ్ మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని దయాకర్ రాజు స్వామి శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివుడిని కోరుకున్నారు.ఆత్మలింగం అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని ఛైర్మన్ పిలుపునిచ్చారు.పలువురు దాతలు కూడా ముందుకు వచ్చి ఆలయాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని మాజీ సర్పంచ్ కోరారు. అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి, తీర్థ ప్రసాదాలను ఛైర్మన్..మాజీ సర్పంచ్ కు అందజేశారు.

## హిందూ ధర్మ జాగృతి మహాసభకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్




**కామారెడ్డి,డిసెంబర్12(సూర్య రేఖ)** ఈనెల 22న తలపెట్టిన సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతున్నట్లు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు గాంధీ నాయక్ తెలిపారు.నా దేశం నా ధర్మం సనాతన ధర్మం బోర్డు కోసం నినాదంతో ఈ నెల 22 న బీరంగూడగుట్టలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్యక్రమంలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ పీఠాధిపతులు 108 మంది హాజరవుతున్నట్లు తెలిపారు.అలాగే కామారెడ్డి జిల్లా మహాదేవ మఠాధిపతి శ్రీశ్రీ సద్గురు మహాదేవ్ స్వామీజీ మహాదేవ మఠం పీఠాధిపతి హాజరవుతున్నట్లు తెలిపారు.కావున హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని సనాతన ధర్మం కోసం పోరాడేందుకు ముందుకు వస్తున్న ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అండగా నిలవాలని గాంధీ నాయక్ తెలిపారు.ప్రతి గ్రామం నుంచి అన్ని కులాల నాయకులు,కుల సంఘాల అధ్యక్షులు,యువత హాజరై పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని వినాలని గాంధీ నాయక్ పిలుపునిచ్చారు.

# రాయికోడ్ మండలం రాధ కృష్ణ మెమోరియల్





## హైస్కూల్ లో సీఎం కప్ 2024 క్రీడా పోటీలు..

## బహుమతులు అందచేసిన ప్రజాప్రతినిధులు

**అందోల్,డిసెంబర్12 (సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్యానందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మెన్ జి. అంజయ్య అన్నారు.సిఎం కప్ లో భాగంగా రాయికోడ్ లో మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.రూ.75 లక్షలతో రాయికోడ్ సమీపంలో లోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల,మోడల పాఠశాల ప్రాంగణాల్లో సిసి రోడ్ ల నిర్మాణం పనులు మంజూరయ్యాయన్నారు.అంగిట్ సింగితంలో రూ.సుమారు 3 కోట్లతో నూతన పిహెచ్సి భవన నిర్మాణ పనులు సాగుతున్నాయాన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ సహకారంతో మండలంలో అభివృద్ధి పనులు కొనసాగాయన్నారు.స్పోర్ట్స్ కాలేజ్ రాయికోడ్ మండలానికి మంత్రి గతంలో మంజూరు అవ్వగా ఇతర ప్రాంతానికి తరలించి ఇక్కడి ప్రజలు, విద్యార్థులకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆయన మండిపడ్డారు.గతంలో సిఎస్ఆర్ నిధులు కేవలం కల్వకుంట్ల కుటుంభం ప్రాతినిధ్యం వహించే గజ్వేల్,సిద్దిపేట,సిరిసిల్ల నియోజకవర్గాలకు మాత్రమే తరలించారన్నారు.మంత్రి దామోదర రాజానర్సింహ సహకారంతో ప్రాధాన్యత క్రమంగా అభివృద్ధి పనులు మంజూరవుతున్నాయాన్నారు.విద్య,వైద్య శాఖలకు సంభందించిన సమస్యలను త్వరిత గతిన పరిష్కరించి ఆయా విభాగాల్లో విద్యార్థులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి మారు పేరుగా ఉంటుందన్నారు. అన్నివర్గాల ప్రజల అభివృద్ధిని చేయడమే మంత్రి దామోదర లక్షమని పేర్కొన్నారు. ప్రజా పాలనా సాగిస్తున్న ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఎదురైనా ప్రజలకిచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతుందని తెలిపారు.మండల అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి దామోదరకు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ మహంకాళి,డిసిఎంఎస్ మజి ఛైర్మెన్ సిద్దప్ప పాటిల్, సొసైటీ ఛైర్మెన్ నాగిశెట్టి,మొట్టమొదటి మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్,మాజీ ఎంపీటీసీ తాజా మాజీ సర్పంచ్ కేదారినాథ్ పటేల్,ఎంపీడీఓ షరీఫ్,స్పెషల్ ఆపిసర్ జగదీశ్,ఎంపీడీఓ కంప్యూటర్ ఆపరేటర్ లు జహీర్,అనిల్, హాజరై క్రీడాల్లో ప్రతిభ చాటిన కేవీజీబీ మోడల్ రాదకృష్ణ విద్యార్థులకు బహుమతులను అందచేశారు. వాలీబాల్ పోటీలో పిపడపల్లి జట్టు విన్నరు రాయికోడ్ జట్టులకు రన్నరు బహుమతులను ప్రజాప్రతినిధుల చేతులమీదుగా అందించారు. అనంతరం రాధకృష్ణ స్కూల్ ప్రిన్సిపాల్ పాండును జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గొల్ల అంజయ్య ఘనంగా సన్మానించారు.

సూర్య



# వయోధికులకు మరిన్ని సేవలు

**దివ్యాంగులు ,వయో వృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకురాలు శైలజ.**

**జగిత్యాల :** రాష్ట్రంలో గడచిన పదేళ్లలో వయోధికుల సంఖ్య అరకోటికి చేరుకుందని రాష్ట్ర దివ్యఅంగుల,వయోధికుల సంక్షేమ శాఖ సంచాలకురాలు బి శైలజ అన్నారు.తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ తొమ్మిదో ఆవిర్భావ దినోత్సవం,2025 డైరీ ఆవిష్కరణ వేడుకలు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో జరిగాయి.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన శైలజ మాట్లాడుతూ కేరళ కు వెళ్లి అక్కడ ఆమలవుతున్న హెల్ప్ లైన్ సేవలను అధ్యయనం చేసి ,రాష్ట్రం లోను ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు మాట్లాడుతూ వయోధికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.పురుష వయోధికులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి సౌకర్యం,ప్రత్యేక వయోధికుల సంక్షేమ శాఖ ఏర్పాటు,వయోధికులకు ప్రభుత్వ ,ఎయిడెడ్ ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు,వయోధికులకు ప్రత్యేక హెల్ప్ లైన్ నిర్వహన,అన్ని నగరాల్లో,పట్టణాల్లో, గ్రామాల్లో,వయోధికుల డే కేర్ సెంటర్ల ఏర్పాటు,హైదరాబాద్,జిల్లా కేంద్రాల్లో సీనియర్ సిటిజెన్ల భవనాల నిర్మాణంకు స్థలాలు,నిర్మాణాలకు నిధులు కేటాయించాలని ప్రభుత్వంను కోరారు.హైకోర్టుమాజీ న్యాయమూర్తి చంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రతి గురువారం వయోధికులకు ఉచిత న్యాయ సలహా సేవలు అందిస్తామన్నారు.మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి,ఓ.యూ.విశ్రాంత ఆచార్యులు మానస చెన్నప్ప,అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.నర్సయ్య,రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, రాజయ్య,చిలుక గంగారాం,అల్లూరి బాపు రెడ్డి,33 జిల్లాల,డివిజన్ల, మండలాల అధ్యక్ష,కార్యదర్శులు, పాల్గొన్నారు.




# జర్నలిజంలో వృత్తి విలువల పెంపుదల కోసం కృషి చేయాలి

**డబ్ల్యూ జే ఐ లో చేరిన చిగురుమామిడి మండల పాత్రికేయులు**



**కరీంనగర్ డిసెంబర్ 12** జర్నలిజం వృత్తిలో నానాటికి విలువలు దిగజారి పోతుండడం పట్ల బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తి విలువల పెంపుదల కోసం నవతరం పాత్రికేయులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన 15 మంది విలేకరులు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాలో చేరారు.ఈ సందర్భంగా వారికి స్వాగతం పలుకుతూ విలేకరులు కేవలం వార్త సేకరణకే పరిమితం కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకం కావాలని సూచించారు. జర్నలిజం రంగంలోకి కొత్తగా వస్తున్న వారికి వృత్తి శిక్షణతో పాటు, డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, నేత్ర , రక్త నిర్ధారణ పరీక్షల శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జర్నలిస్టు సంఘాలకు సంఖ్యా బలమే ముఖ్యం కాదని, నిజాయితీతో, నిబద్ధతతో,పనిచేసే జర్నలిస్టులకు డబ్ల్యూజేఐ తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని చెప్పారు.నూతన సంవత్సరంలో డబ్ల్యూజేఐ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమం కోసమే నిరంతరం పనిచేసే నాయకత్వం వెంట జిల్లాలోని జర్నలిస్టులు అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా జర్నలిస్టులకు నిరంతరం తాము అండగా ఉంటామని, వారి సమస్యలపై రాజీలేని పోరాటాలు సాగిస్తామని,వారి కష్ట,సుఖాల్లో భాగస్వాములు అవుతామని తెలిపారు. జర్నలిస్టుల వసుదైక కుటుంబం తమలక్ష్యమని,ఆ లక్ష్యసాధనలో జిల్లాలోని జర్నలిస్టులందరూ భాగస్వాములు అవుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గురువారం చిగురుమామిడి ప్రెస్ క్లబ్ (రిజిస్టర్డ్ నెంబర్ 347/2024) అధ్యక్షుడు చిట్టంపల్లి శ్రీనివాస్ ( నవతెలంగాణ), ప్రధాన కార్యదర్శి రాకం కరుణాకర్ ( దిశ) ల ఆధ్వర్యంలో కే బాలయ్య (సాక్షి), పత్తెం రమేష్ (వార్త), మారుపాక రమేష్( ప్రజా సాక్షి ), ఎలగందుల రవీందర్ ( తెలుగు ప్రభ),తాళ్ల నరేష్ ( సిరా న్యూస్ ),గుడి కందుల దేవదాస్ (అక్షరం), బోయిన సంపత్ (వాస్తవం ),బొల్లబత్తిని మహేష్ (ప్రజా దర్బార్ ) ముంజ శ్రీకాంత్ ( అక్షర విజేత) తదితరులు డబ్ల్యూజేఐ సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ జిల్లా నాయకులు టి సత్యనారాయణ, దారం జగన్నాథ రెడ్డి, ఆడెపు లక్ష్మీనారాయణ,డి ఎస్ ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుంది

**నవచేతన సంచార పుస్తకాలయాన్ని ప్రారంభించిన డిఎస్పీ**



**జగిత్యాల :** పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొంతుందని జగిత్యాల డిఎస్పీ రఘుచంధర్ అన్నాను. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషన్ వద్ద నవచేతన విజ్ఞాన సమితి ప్రజాపక్షం దినపత్రిక వారి సంచార పుస్తకాలయం ప్రదర్శనను నవ చైతన్య విజ్ఞాన సమితి సంస్థ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ప్రజపక్షం ప్రతినిధి, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ సీఐ ఎస్.వేణుగోపాల్ తో కలసి జగిత్యాల డిఎస్పీ గురువారం ప్రారంభోత్సవ0 చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ రఘుం చందర్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల కొత్త విషయా లు తెలుసుకోవచ్చని చెభుతూ ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రపంచంలో జరుగుతున్నా, జరిగిన విషయాలు, వ్యక్తిత్వ వికాసం, చైతన్యానికి సంబందించిన అన్నిటికి మూలాధారం పుస్తకమేనని పేర్కొన్నారు. పుస్తకాలు చదవడం ద్వారా ప్రపంచ విజ్ఞానం తెలుసుకోవచ్చని, పుస్తకాలు ప్రతి మనిషిని ఉత్తమంగా తీర్చిదిద్దుతాయని, ప్రపంచ విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని, మంచి నడవడికని నేర్పుతాయన్నారు. ఈ మధ్యకాలంలో ప్రజలు సెల్ పోన్ మోజులో పడి పుస్తకాలు చదవడంలో చాలా వెనుకబడి పోతున్నారని, వాస్తవంగా ఒక సెల్ ఫోన్ లో 30 శాతం సమాచారం మాత్రమే ఉంటుందని, పుస్తకాల ద్వార వంద శాతం సమాచారం తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. ప్రజలకు, పాఠకులకు వినోదానికి, విజ్ఞానానికి ఎంతగానో ఉపయోగపడే పుస్తకాలు ఎక్కడికో దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకునే ఇబ్బంది కలగకుండా జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసి మనకు కావాల్సిన పుస్తకాలను పాఠకులకు అందిస్తున్నందుకు నవచేతన విజ్ఞాన సమితి వారిని అభినందిస్తున్నామనీ డిఎస్పీ చెప్పారు. ఈ సందర్భంగా నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయంలో విజ్ఞానం, వినోదం, సైన్స్, సాహిత్యం, బాలల కథలు, నవలలు, గణితం, ఆధ్యాత్మికం, పర్సనాలిటీ, సాంకేతికత, సామాజిక అంశాలకు చెందిన పుస్తకాలు పిల్లలకు, పెద్దలకు ప్రతీ ఒక్కరికీ ఎంతగానో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు ఇందులో లభిస్తాయనీ రఘుచ0ధర్ వివరించారు. జగిత్యాల ప్రజలు, యువకులు, ఉద్యోగులు, సాహితీవేత్తలు, మేధావులు పుస్తాకలయానికి వెళ్లేందుకు డిసెంబర్ 15 వరకు పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ప్రజాపక్షం విలేకరి సంపత్ కుమార్, పాత్రికేయులు సిరిసిల్ల వేణుగోపాల్, పులి నర్సయ్య, బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు వంశి, నవచేతేన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయ ఇంచార్జి సి.హెచ్. గోపాలకృష్ణ, అసిస్టెంట్ జి.ప్రభాకర్, డ్రైవర్ యాదయ్య , పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి



**ఖమ్మం :** ఖమ్మం నగర పరిధిలో కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పోరేషన్ లో విలీనమైన పంచాయతీలలో కార్మికుల కొరత, త్రాగు నీటి సమస్యలు, ఫాగింగ్ యంత్రాలు, పనిముట్లు లేవని క్షేత్ర స్థాయి నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మొదటి ప్రాధాన్యతగా పనిముట్లు, ఫాగింగ్ యంత్రాలు కొత్తవి కొనుగోలు చేసి సంబంధిత విలీన ప్రాంతాలకు సరఫరా చేయాలని మంత్రి అన్నారు. ప్రతి డివిజన్ కు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ లు తయారు చేసి సంబంధిత డివిజన్ ఇంజనీర్ అధికారులు, డివిజన్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు ఉండేలా చూడాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది కొరత ఉందని, అటెండెన్స్ తప్పుగా నమోదు అవుతుందని, నీటి లీకేజీ సమస్యలు వేగంగా పరిష్కారం కావడం లేదని మంత్రి అన్నారు.

నగరంలో విద్యుత్ కనెక్షన్లు సంబంధించి దరఖాస్తులు వెంటనే డిస్పోజ్ చేయాలని, అనర్హత ఉంటే వెంటనే ఆ దరఖాస్తుదారులకు తెలియజేయాలని అన్నారు. పార్కు, జంక్షన్ ల నిర్వహణ సరిగ్గా లేదని, దీనిని మరింత మెరుగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని మంత్రి అన్నారు. కుక్కల జనాభా నియంత్రణ ఆపరేషన్ లక్ష్యాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా మొక్కల పెంపకం పర్యవేక్షించాలని అన్నారు. ప్రైవేట్ స్థలాల్లో ఫెన్సింగ్ వేసుకోవాలని, అక్కడ చెత్త చేరడానికి వీలు లేదని, రెండు, మూడు సార్లు నోటిసు ఇచ్చిన తరువాత కూడా యాజమాన్యుల నుంచి స్పందన రాకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, నగరంలో ప్రభుత్వ సంస్థల్లో ముందస్తుగా ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా ఇంకుడు గుంతల నిర్మాణం జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. రాబోయే 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని అన్నారు. స్లాటర్ హౌస్ కు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి ఆర్డీవో ను ఆదేశించారు. ఖమ్మంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని, కొత్తగా త్రాగునీటి కోసం ఏ పనులు చేపట్టాలి, అమృత్ క్రింద ఎలా చేపట్టాలి వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో పారిశుధ్య, త్రాగు నీరు పరిశీలించి రోజు రిపోర్ట్ అందించేలా అబ్జర్వర్లను నియమించుకోవాలని మంత్రి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

## ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**కామారెడ్డి,డిసెంబర్12(సూర్య రేఖ)** మహిళ సమైక్య సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీతో పాటు యూనిట్లను నెలకొల్పి ఆర్థిక పురోగతి సాధించాలని కెనరా బ్యాంక్ మేనేజర్ రవికుమార్ తెలిపారు.బిక్నూర్ మండలంలోని సిద్ధి రామేశ్వర్ నగర్ గ్రామంలో ఆదిలక్ష్మి పీఎంఎఫ్ఎంఈ యూనిట్ కింద మంజూరైన పిండి గిర్నీ,మిక్సర్ గ్రైండర్ యూనిట్లను బ్యాంకు మేనేజర్ రవికుమార్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. మహిళా సమైక్య సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిట్లను నెలకొల్పి మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డీపీఎం వకుల, ఏపిఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అక్రమ సరుకు పట్టివేత



**కామారెడ్డి,డిసెంబర్12(సూర్య రేఖ)** గురువారం నాడు కామారెడ్డి రైల్వే స్టేషన్ లో అక్రమ సరుకులను కామారెడ్డి ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ గౌడ్ పట్టుకున్నారు.మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ కు వెళ్లే దేవగిరి ఎక్స్ ప్రెస్ లో అక్రమ సరుకు వెళుతున్నట్లు విశ్వసనీయంగా సమాచారం అందింది.ఈ మేరకు కామారెడ్డి ఆర్పిఎఫ్ పోలీసులు,కామారెడ్డి ఎక్సైజ్ ఎస్సై విక్రం గౌడ్ ల ఆధ్వర్యంలో గురువారం తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా 100 కిలోల బెల్లం,30 కిలోల పట్టిక అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**మెట్ పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం**

**మెట్ పల్లి :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని మెట్ పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు చొరవతో కోరుట్ల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. మెట్ పల్లి పట్టణంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, కోర్టు సమీపంలోని మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, రెండు కబ్రాస్తాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 4 లక్షలు చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. శాంతినగర్ లోని బుడిగజంగం కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, ఆర్డీవో కార్యాలయం సమీపంలో టీచర్స్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, పట్టణంలోని ఏడో వార్డు పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, మోచి సంఘం, సిక్కుల కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు రూ. 2 లక్షలు చొప్పున, మాల సంఘం, మాదిగ సంఘం కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు రూ. 3 లక్షల చొప్పున, రేగుంట కెనాల్ వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు రూ. 2 లక్షలు, పట్టణంలోని దుబ్బవాడలో రెండు డ్రైనేజీ నిర్మాణ అభివృద్ధి పనులకు రూ. 3 లక్షల చొప్పున, ఆరపేటలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, ఆరపేటలోని శివాలయం వద్ద కల్వర్టు, డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ. 3 లక్షలు, జిల్లా పరిషత్ హై స్కూల్లో బాత్రూం నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు, టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని, సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. మరింత అభివృద్ధికి ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ యామ రాజయ్య, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్, పన్నాల మాధవరెడ్డి, ఎర్రోళ్ల హన్మాండ్లు, ముఖీం తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు న్యాయవాది రమేష్ ఆర్థిక సాయం

**ఔదార్యం చాటుకుంటున్న న్యాయవాది రమేష్ కు పలువురు అభినందనలు**




**కోరుట్ల :** పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ ఆర్థిక సాయం అందిస్తూ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. కోరుట్ల పట్టణానికి చెందిన పందిరి కృష్ణ కుమార్తె మేఘన వివాహానికి గురువారం ఆర్థిక సాయం అందించారు. వివాహ ఏర్పాట్లలో ఏమాత్రం లోటు లేకుండా ఘనంగా ఆడపడుచు పెళ్లి జరిపించేందుకు తన వంతు సాయాన్ని అందించారు. 2022లో కూడా పందిరి కృష్ణ ప్రథమ కుమార్తె భవాని వివాహానికి కూడా నూతన వస్త్రాలు, మంగళ సూత్రం, మట్టెలు, వంట సామాగ్రి అందించారు. కోరుట్ల మండలం అయిలాపూర్, చిన్నమెట్ పల్లి గ్రామాలకు చెందిన వివాహాలకు ఆర్థిక సాయం అందించారు. ఇలాగే మెట్ పల్లి అరెపేట్ గ్రామానికి చెందిన అనాథ అమ్మాయి, అబ్బాయి వివాహానికి మంగళ సూత్రాలు, మట్టెలు, నూతన వస్త్రాలు, పేదింటి ఆడపడుచు పెళ్లి అంగరంగ వైభవంగా జరిపించేందుకు ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ తమకు తోచినంత సాయం చేసి పెళ్లి సామాగ్రితోపాటు పుస్తె, మట్టెలు, నూతన వస్త్రాలు అందించారు. పేదింటి అమ్మాయి పెళ్లికి అండగా నిలిచి గురువారం పుస్తే, మట్టెలు, నూతన వస్త్రాలు, దాదాపుగా 25వేల విలువైన సామాగ్రి పందిరి మేఘన తండ్రి కృష్ణకు అందించారు. పేదింటి యువతుల పెళ్ళిళ్ళ కోసం ఆర్థికంగా అండగా నిలుస్తున్న ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ ను పలువురు ప్రముఖులు ప్రశంసించారు.



# నేను ఎక్కడికెళ్లినా శాఖాహారినే..

## జపాన్‌లో షూట్ టైంలో ఏం జరిగిందో చెప్పిన సాయిపల్లవి

ప్రేమమ్, ఫిదా సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది కోలీవుడ్ భామ సాయిపల్లవి తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ భామ శ్యామ్ సింగరాయ్ సినిమాతో హిందీలో కూడా ఎంట్రీ ఇచ్చింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న సాయిపల్లవి ఓ సినిమా షూటింగ్ సందర్భంగా జపాన్‌లో తనకెదురైన ఓ సంఘటనను అందరితో షేర్ చేసుకుంది. చిట్‌చాట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. జపాన్‌లో ఒక నెలపాటు షూటింగ్ చేశా. అక్కడ శాఖాహారం దొరకలేదు. శాఖాహారంలో కూడా చికెన్ బ్రాత్ వాటర్‌తో వండారా..? అయితే నేను తినను ఫర్వాలేదన్నా.. ఎందుకంటే ఒక జంతువు చంపి తినడంలో వచ్చే ఆరోగ్యం నాకొద్దనిపిస్తుంది. అందుకే నేనెప్పటికీ శాఖాహారినే. నేనెక్కడికెళ్లినా శాఖాహారినే. ఓ జీవి చనిపోతే నేను తట్టుకోలేనంది.

ఇంకో వ్యక్తిని హర్ట్ చేయడం.. పబ్లిక్‌గా ఇబ్బంది పెట్టానంటే నాకు నేను వెళ్లి ఏం అనుకోకండి అని చెప్తా. నాకు ఎక్కడినుంచి వచ్చిందో తెలియదు. నా ఎమోషన్స్ విషయంలో ఎప్పుడూ కాంప్రమైజ్ అవ్వను. రోజూ మెడిటేషన్ చేయకపోతే కొంచెం అన్‌బ్యాలెన్స్ (అసమతుల్యం)గా ఉన్నట్టు అనిపిస్తుందంటూ చెప్పుకొచ్చింది. ఇటీవలే అమరన్‌తో గ్రాండ్ సక్సెస్ అందుకున్న సాయిపల్లవి ప్రస్తుతం నాగచైతన్యతో తండేల్ సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ 2025 ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# గండ్రగొడ్డళ్లతో డాకు మహారాజ్.. బాలకృష్ణ టీం ఫస్ట్ సింగిల్ టైం ఫిక్స్

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్ ఎన్‌బీకే 109 గా వస్తోన్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పటికే మేకర్స్ యూఎస్‌ఏలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేశారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న సాయంత్రం 6 గంటల నుంచి ఈవెంట్ జరుగనుంది. కాగా మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ ప్రోమోను రేపు ఉదయం 10:08 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. హై ఎనర్జిటిక్ మీ ముందుకు రాబోతుందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. బాలకృష్ణ గండ్రగొడ్డళ్లు పట్టుకొని సమరంలో ఉన్న స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



# భర్తలు అందరూ భార్య చెప్పేది వినండి: అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన 'పుష్ప ది రూల్' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమా డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ టాక్‌తో కలెక్షన్ల వర్షం కురిపిస్తుంది. ఇప్పటికే 6 రోజుల్లో రూ.1000 కోట్ల కలెక్షన్స్ సాధించిన ఈ చిత్రం రూ.1500 కోట్ల దిశగా దూసుకుపోతుంది. ఇదిలావుంటే ఈ సినిమా సాధించిన విజయం పట్ల తాజాగా ముంబైలో సక్సెస్ మీట్ ఏర్పాటు చేసింది చిత్రబృందం. ఈ వేడుకకు అల్లు అర్జున్‌తో పాటు చిత్రబృందం హాజరయ్యింది. అయితే ఈ వేడుకలో యాంకర్ పుష్పరాజ్‌ని అడుగుతూ.. ఇండియాలో 38 కోట్ల మంది భర్తలు ఉన్నారు. అందరి ఇళ్లలో వారి భార్యలతో గొడవలు జరుగుతుంటాయి. కానీ మీరు మాత్రం భార్య(శ్రీవల్లి) సీఎంతో ఫొటో అడిగిందని ముఖ్యమంత్రినే మార్చేశారు. ఇప్పుడు ఇండియాలో ఉన్న 38 కోట్ల మంది భర్తలను ఏం చేయమంటారు అంటూ యాంకర్ అడుగుతాడు. దీనికి అల్లు అర్జున్ సమాధానమిస్తూ.. భర్తలు అందరూ భార్య చెప్పేది వినండి అంటూ చెప్పుకోచ్చాడు.

# సినిమా చేద్దామంటే వెట్రిమారన్ ఏమన్నాడో చెప్పిన జయం రవి..!



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో కథను నమ్మి సినిమా చేసే అతికొద్ది మంది దర్శకుల్లో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ ఈ స్టార్ దర్శకుడు తెరకెక్కించిన విడుదల పార్టు-2 డిసెంబర్ 20న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే ఈ టాలెంటెడ్ దర్శకుడికి సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ జయం రవి వెట్రిమారన్, జయం రవి కాంబోలో సినిమా ఉండబోతుందన్న వార్త ఒకటి ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఓ ఇంటర్వ్యూలో వెట్రిమారన్ సినిమా గురించి చెప్పుకొచ్చాడు జయం రవి. నేను వెట్రిమారన్‌ను కలిసి ఓ సినిమా చేద్దామని అడిగాను. తాను చాలా ప్రాజెక్టులు చేయాల్సి ఉందని చెప్పాడు. ఈ సినిమాలన్నీ పూర్తి చేసిన తర్వాత కొత్త ప్రాజెక్ట్ చేద్దామన్నాడు. ఇప్పుడిక నేను వెట్రిమారన్ స్టోరీ వినబోతున్నానంటూ చెప్పాడు జయం రవి. ఈ చిత్రానికి వెట్రిమారన్ కథనందిస్తుండగా.. పాపులర్ డైరెక్టర్ కమ్ యాక్టర్ గౌతమ్ వాసుదేవన్ దర్శకత్వం వహించే అవకాశాలున్నాయని ఇన్‌సైడ్ టాక్. దీనిపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుందని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే మరి వెట్రిమారన్ జయం రవి కోసం ఎలాంటి కథ రెడీ చేశాడన్నది మాత్రం సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

# ఓటీటీలోకి సత్యదేవ్ 'జీబ్రా'

'జీబ్రా' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన యువ నటుడు సత్యదేవ్ చాలా రోజులకు ఒక మంచి హిట్‌ను అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించగా.. ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్‌ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మించారు. నవంబర్ 22న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే థియేటర్ ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక ఆహాలో ఈ సినిమా త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా పోస్టర్‌ను పంచుకుంది.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,